# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | సోమవారం-13-అక్టోబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 136 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




## ఎస్ఆర్ఎస్పీ-2కు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పేరు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన

- తుంగతుర్తిలో జరిగిన సంస్మరణ సభలో సిఎం రేవంత్‌రెడ్డి హాజరు
- ప్రజా ప్రయోజనాల కోసం ఆస్తులు త్యాగం చేసిన నిస్వార్థ నాయకుడని కీర్తన
- ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు గోదావరి జలాల కోసం అలుపెరగని పోరాటం
- ఎస్సార్ఎస్పీ–2కు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పేరు ఇవ్వడం నిజమైన నివాళి అని వ్యాఖ్య

తుంగతుర్తి,అక్టోబర్12(తెలంగాణ ముచ్చట్లు):

తుంగతుర్తిలో జరిగిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సంస్మరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతి అత్యంత బాధాకరం. పార్టీ కోసం, కార్యకర్తల కోసం సొంత ఆస్తులను త్యాగం చేసిన నిస్వార్థ

మిగతా 2లో

## తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగం వృద్ధి

- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో రియల్ ఎస్టేట్ & నిర్మాణ రంగాల వృద్ధి
- నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షోలో మంత్రి ప్రసంగం
- ఇళ్ల రిజిస్ట్రేషన్లలో గణనీయమైన పెరుగుదల
- కోటిపైన విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో 151% వృద్ధి
- జీడీపీలో రియల్ ఎస్టేట్ వాటా – అంతర్జాతీయ పోలికలు
- ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు – తెలంగాణ రూపురేఖల మార్పు
- ఫ్యూచర్ సిటీ & ఏఐ సిటీ ప్రణాళికలు
- రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వ భరోసా
- కార్యక్రమంలో పాల్గొన్న నారెడ్కో ప్రతినిధులు





హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

'2024-25లో రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవల రంగం 15.4 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 11.97 శాతం వృద్ధి రేటుతో నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.80వేల కోట్లకు పైగా సమకూర్చింది. స్టేట్ సర్వీసెస్ జీఎస్‌డీపీలో ఈ రెండు రంగాల వాటానే 24.9 శాతంగా ఉంది' అని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హైటెక్స్ లో నిర్వహిస్తున్న '15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో'లో ఆయన ఆదివారం పాల్గొని ప్రసంగించారు.

'హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లాల పరిధిలో 2024 సెప్టెంబర్ లో రూ.2820 కోట్ల విలువైన 4903 ఇళ్ల రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ ఏడాది సెప్టెంబర్ లో రూ.4804 కోట్ల విలువైన 6612 ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. ఇది 35 శాతం అధికం. విలువలో వార్షిక వృద్ధి 70 శాతంగా నమోదయ్యింది. ఇవి కేవలం గణాంకాలు కాదు... రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలయ్యిందంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ధీటైన సమాధానాలు' అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

'ఈ సెప్టెంబర్ లో రూ.కోటిపైన విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో 151 శాతం పెరుగుదల ఉంది. మొత్తం విక్రయాల్లో విలువ పరంగా వీటి వాటానే 53 శాతం' అని చెప్పారు. 'భారత్ లో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. అయితే... అభివృద్ధి చెందిన దేశాల జీడీపీలో

మిగతా 2లో





## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని కేటీఆర్ పిలుపు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు
- బీజేపీపై ఎద్దేవా
- కాంగ్రెస్‌కు ఓటు = మోరీలో వేసినట్టే
- రెండేండ్లలో అప్పులు, అవినీతి మాత్రమే
- రేవంత్‌రెడ్డి మోసపూరిత నైజం
- మోకా మిస్ కాకూడదు
- కేసీఆర్ అభివృద్ధి గుర్తుచేత
- బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు పిలుపు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కారు కావాలో, బుల్డోజర్ కావాలో జూబ్లీహిల్స్ ప్రజలు నిర్ణయించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విజ్ఞప్తిచేశారు. ప్రజావికాసానికి, అభివృద్ధికి కారు సంకేతమైతే, విధ్వంసానికి, వినాశనానికి బుల్డోజర్ ఉదాహరణ అని చెప్పారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఒక్క ఇటుక పేర్చలేదు కానీ, పేదల ఇండ్లను మాత్రం ఈ కాంగ్రెస్ సర్కారు కూల్చివేస్తున్నదని విమర్శించారు.

మిగతా 2లో

## మేడారం ఆలయ అభివృద్ధిపై ఎలాంటి ఫిర్యాదు చేయలే

- మీడియా వార్తలపై సీతక్క స్పందన
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి విషయాల ప్రస్తావన
- ఆలయ అభివృద్ధి పనుల ప్రాధాన్యం
- అపార్థాలు తొలగేలా సమన్వయం అవసరం
- నిర్ణీత గడువులో పనుల పూర్తి హామీ



2లో

## మేడారం ఆలయ అభివృద్ధిపై అపార్థాలు లేవు


- ఫిర్యాదు చేయలేదని స్పష్టం
- మీడియా వార్తలను మాత్రమే పీసీసీ చీఫ్ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరణ
- ఆలయ అభివృద్ధి పనుల ప్రాధాన్యం
- అపార్థాలు తొలగి పనులు సజావుగా సాగాలని విజ్ఞప్తి
- సమన్వయంతో నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని హామీ



2లో

## వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ వివాదం

- దర్శనాల నిలిపివేత
- భక్తులకు ప్రత్యామ్నాయం
- ఏకాంత సేవలు కొనసాగింపు
- బండి సంజయ్ అసహనం
- జోక్యంతో మార్పు
- బీజేపీ నిరసనలు
- ఉద్రిక్త పరిస్థితి





హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ వివాదం కాంగ్రెస్, బీజేపీ మధ్య పొలిటికల్ టర్న్ తీసుకుంది. నేటి నుండి వేములవాడ రాజన్న దర్శనాలు నిలిపేస్తున్నట్టుగా ప్రకటన నేపథ్యంలో ఆలయ ఈవోపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడుతున్నారు. మరోవైపు.. ఆలయ ఆర్జిత సేవలను భీమన్న ఆలయానికి మార్చడాన్ని నిరసిస్తూ వేములవాడలో బీజేపీ శ్రేణులు.. ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దీంతో, పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల నేపథ్యంలో దర్శనాలను నిలిపివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

మిగతా 2లో

## జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులకు అండగా ఉంటామని హరీశ్‌రావు హామీ

- కార్మికులతో ఫోన్‌లో హరీశ్‌రావు సంభాషణ
- విదేశాంగ శాఖ దృష్టికి సమస్యలు
- బీఆర్ఎస్ పార్లమెంటరీ నాయకుల కృషి
- కార్మికుల ఆవేదన.. స్వదేశానికి రప్పించాలని విజ్ఞప్తి
- సైనికుల సేవపై హరీశ్‌రావు ప్రశంసలు
- ఎక్స్ సర్వీస్ మెన్ సమస్యల పరిష్కారం హామీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్రం నుంచి వెళ్లి జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికుల తో ఫోన్‌లో మాట్లాడారు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు . ఆందోళన పడకండి.. బీఆర్ఎస్ అండగా ఉంటుందని కార్మికులకు ఆయన ధైర్యం చెప్పారు. జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులతో హరీశ్‌రావు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కార్మికుల సమస్యలను విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి



దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. వారిని తెలంగాణకు రప్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు.

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఎస్ఆర్ఎస్‌పీ-2కు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పేరు

(మొదటి పేజీ తరువాయి)

నాయకుడు ఆయన," అని అన్నారు.
ముఖ్యమంత్రి గుర్తుచేస్తూ, దామోదర్‌రెడ్డి ఐదు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందించి ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోని తమ వారసత్వ భూములను ప్రజా ప్రయోజనాల కోసం అర్పించారని తెలిపారు.
నల్గొండ ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు గోదావరి జలాలను తరలించేందుకు ఆయన నిరంతరంగా పోరాడారని, శ్రీరాం సాగర్ ప్రాజెక్టు స్టేజ్-2 ఆరంభమయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. "ఎస్సార్‌ఎస్పీ స్టేజ్-2కు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పేరు పెట్టడం ఆయన ప్రజాసేవలకు ఇచ్చే నిజమైన నివాళి," అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.



# తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగం వృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

స్థిరాస్తి రంగ వాటా సగటున 10 శాతం 15 శాతం కాగా... చైనాలో అత్యధికంగా 23 శాతం నుంచి 25 శాతం వరకుంది. మన దేశంలో ఇది 6 శాతం నుంచి 8 శాతమే. ఇది మరింత పెరగాల్సిన అవసరముంది' అని అభిప్రాయపడ్డారు.
'ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో ఫేజ్ - 2, భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్డు తదితర ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు మారిపోనున్నాయి. డిసెంబర్ నాటికి 'ఫ్యూచర్ సిటీ'లో జోనలైజేషన్ ప్రక్రియను పట్టలెక్కించాలనే పట్టుదలతో ఉన్నాం. అక్కడే 200 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్న ఏఐ సిటీకి రెండు, మూడు నెలల్లోనే భూమి పూజ చేయబోతున్నాం' అని వివరించారు.
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నారెడ్కో తెలంగాణ ప్రతినిధులు విజయసాయి మేక, కాళీ ప్రసాద్ దామెర, డా.లయన్ కిరణ్, కె.శ్రీధర్ రెడ్డి, ఆర్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని కేటీఆర్ పిలుపు

(మొదటి పేజీ తరువాయి)



ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ రాకుండా సురుకు పెడితేనే సోయి వస్తదని చెప్పారు.
రెండేండ్లలో ఏమి చేయకపోయినా ప్రజలు గెలిపించారు కాబట్టి ఇచ్చిన ఏ హామీ కూడా నెరవేర్చకుండా మరింత రెచ్చిపోతుదని అన్నారు. కమలం పార్టీ పూజకు పనికి రాని పువ్వులాంటిదని ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో తన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేటకు చెందిన బీజేపీ సీనియర్ నేత చెర మహేశ్, ఆయన అనుచరులకు పార్టీ కండువాలు కప్పి కేటీఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూ బ్లీహిల్స్ ఎన్నికతో కాంగ్రెస్ సర్కార్‌కు గుణపా ఠం చెప్పాలని చెప్పారు. కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెప్తున్న రాష్ట్రంలో రెండేండ్లుగా అధికారంలో ఉన్నది ఎవరో ఆ పార్టీ నేతలే చెప్పాలని ప్రశ్నించారు. గతంలో దశాబ్దాలపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం అభివృద్ధి చేసిందని నిలదీశారు.
కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మోరీలో వేసినట్టేనని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు బాగా సంపాదించారని, అక్రమ మార్గంలో గెలవడానికి విశ్వప్రయత్నాలు చేస్తారని ఆయన చెప్పారు. రెండేండ్లలో సంపాదించిన అవినీతి సొమ్మును జూబ్లీహిల్స్‌లో ఖర్చుపెడతారని, ఒక్కో ఓటుకు రూ.10 వేలు ఇవ్వొచ్చని ఆరోపించారు. ఆ డబ్బులు తీసుకొని బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తిచేశారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే మోరీలో వేసినట్టేనని స్పష్టంచేశారు. హైదరాబాద్‌లో తిరిగి అభివృద్ధి గాడిన పడాలటే కేసీఆర్ తిరిగి రావాల్సిందేనని, అది జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నుంచే మొదలు కావాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు అమలుకాకపోవడంతో ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతేనే నెలకు రూ.4 వేల పెన్షన్లు వస్తాయని, ఆ పార్టీ ఎన్నికల కోసం చెప్పిన హామీలన్నీ అమలు అవుతాయని చెప్పారు.
రెండేండ్లలో ఒక్కటంటే ఒక్క పనీ చేయలేదు అరచేతిలో వైకుంఠం చూపించి గద్దెనెకిన కాంగ్రెస్ సర్కారు.. ఈ రెండేండ్లలో ఒకటంటే ఒక మంచి పని కూడా చేయలేకపోయిందని కేటీఆర్ విమర్శించారు. 'ఒక ఇల్లు కట్టలేదు. ఒక ఇటుక పెట్టలేదు. కానీ రెండు లక్షల 30 వేల కోట్ల రూపాయల అప్పులు మాత్రం చేసింది. గరీబోళ్ల ఇండ్లు ఎకడుంటే అకడికి రేవంత్‌రెడ్డి బుల్డోజర్లు పంపించి పేదల ఇండ్లు కూలగొట్టిస్తున్నడు. కోర్టులు, చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఇవేవీ చూడకుండా పేదల ఇండ్లపైకి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బుల్డోజర్లను నడిపిస్తున్నది. పిల్లలను పుస్తకాలు కూడా తీసుకోనిస్తలేదు. బండ్లను కూడా తోసేస్తున్నది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు డిపాజిట్ గల్లంతు చేయకపోతే మరింత రెచ్చిపోతది' అని కేటీఆర్ హెచ్చరించారు.
మోసం చేయడం రేవంత్‌రెడ్డి నైజమని, నమ్మినోళ్లను మోసం చేయడం సులభమని ఆయనే స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. అన్నీ తెలిసి కూడా బీసీ రిజర్వేషన్ల అంశంలో రేవంత్‌రెడ్డి మోసం చేశారని విమర్శించారు. పార్లమెంట్‌లో చేయాల్సిన చట్టం అసెంబ్లీలో చేస్తే చెల్లదని తెలిసినా, ఇచ్చిన జీవోను కోర్టు కొట్టేస్తుందని తెలిసి కూడా బీసీ రిజర్వేషన్ల పేరుతో నాటకాలు ఆడి మోసం చేశారని మండిపడ్డారు. అజారుద్దీన్‌కు ఇస్తామని చెప్పిన ఎమ్మెల్సీ కూడా ఆయనకు రాదని తెలుసు, కానీ ఆయనను కూడా రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. తాజాగా షేక్‌పేటలో ఆర్మీ స్థలం అని తెలిసి కూడా ముస్లింలకు శ్మశాన వాటిక కోసం ఇస్తున్నట్టు మోసం చేశారని, ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండేండ్లలో ఒకటంటే ఒక పనిచేయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేవలం కేసీఆర్ నామం జపం చేసి కాలం గడిపేస్తున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మోకా మిస్ అయితే మళ్లీ జీహెచ్ఎంసీ ఎన్నికల దాకా మనకు అవకాశం లే దని, కాంగ్రెస్‌ను భయపెట్టాలంటే డిపాజిట్లు రాకుం డా ఓడించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వరుసలు కలుపుతూ ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను ఆరు గ్యారెంటీలపై నిలదీయాలని కోరారు. బాకీ కార్డు చూపించి మా తులం బంగారం ఎప్పుడిస్తున్నరు? మా స్కూటీలు ఎప్పుడిస్తరు? మా 2,500 ఎప్పుడిస్తరు? అని కాంగ్రెస్ నేతల్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. పువ్వు పార్టీ పూజకు పనికిరాని పువ్వు అని ఎద్దేవా చేశారు. ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేస్తే వేస్ట్ అయిపోతదని సూచించారు.
కేసీఆర్ పదేండ్లలో కేవలం హైదరాబాద్‌లోనే 42 ఫ్లైఓవర్లు కట్టారని, షేక్‌పేట ఫ్లైఓవర్ కూడా కేసీఆర్ హయాంలోనే నిర్మించారని గుర్తుచేశారు. ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినట్టుగా బీఆర్ఎస్ నేతలు అందరూ కలిసికట్టుగా మెలిసి సునీతాగోపీనాథ్‌ను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, నాయకులు ముఠా జయసింహ, పుట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, పుంజాల శ్రీశైలం బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఇంతియాజ్, సోఫియా సిద్ధిఖీ, మసీఉల్లాఖాన్, మోహిద్‌ఖాన్, వహీద్ అడ్వకేట్, ఆజంఅలీ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ఆలయ అభివృద్ధిపై ఎలాంటి ఫిర్యాదు చేయలే

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



మేడారం ఆలయ అభివృద్ధి పనుల విషయంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు తాను ఎవరి మీదా ఫిర్యాదు చేయలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి విషయంలో ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలు అంటూ మీడియాలో వార్తలు వచ్చాయి.. మీడియాలో వచ్చిన వార్తలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లా. వీలైనంత త్వరగా వివాదానికి ఫుల్ స్టాప్ పడేలా చూడాలని పీసీసీ చీఫ్ ను కోరాను' అని మంత్రి సీతక్క తెలిపారు.
ఆదివాసీ వీర వనితలు సమ్మక్క, సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల చుట్టూ ఏ చిన్న పాటి వివాదం ఉండకూడదన్న ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా పీసీసీ చీఫ్ దృష్టికి మీడియాలో వచ్చిన వార్తలను తీసుకెళ్లానని మంత్రి వివరణ ఇచ్చారు. 'ఆలయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యమైనవి. వాటి చుట్టూ ఎలాంటి అపార్థాలు లేకుండా, పనులు సజావుగా పూర్తి కావాలి. సున్నితమైన అంశం కావడంతో, వీలైనంత త్వరగా అపార్థాలు తొలగిపోయి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగేలా చూడమని కోరాను. అంతే తప్ప నేను ఎవరి మీద పీసీసీ చీఫ్ కు ఫిర్యాదు చేయలేదు' అని సీతక్క అన్నారు.
మేడారం ఆలయం అభివృద్ధి మన అందరి బాధ్యతని చెప్పిన మంత్రి.. పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తున్నామని వివరించారు.

# మేడారం ఆలయ అభివృద్ధిపై అపార్థాలు లేవు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



దేశానికే ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం మారనుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. తెలంగాణ గేమ్ ఛేంజర్‌గా ఆయిల్ పామ్ సాగవుతోందని వ్యాఖ్యానించారు. ఆదివారం భద్రాద్రి కొత్తగుడెం జిల్లాలోని దమ్మపేట మండలం అప్పారావుపేట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో మంత్రి తుమ్మల, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.
పామాయిల్ రైతులతో ముఖాముఖి చర్చలో రైతుల అనుభవాలు, ఆయిల్ ఫెడ్ ఉద్యోగుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడారు. మన దేశానికి వంట నూనెలు దిగుమతి చేసుకోకుండా ఆయిల్ పామ్ సాగుతో స్వయం సమృద్ధి సాధించవచ్చని చెప్పుకొచ్చారు. ప్రతి ఏడాది లక్ష కోట్ల రూపాయల విలువ గల పామాయిల్ దిగుమతి చేసుకుంటున్నామని వివరించారు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.
పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయడానికి టార్గెట్‌గా పెట్టుకున్నామని వివరించారు. యూరియా వల్లే క్యాన్సర్ మహమ్మారి ప్రబలుతోందని చెప్పుకొచ్చారు. పంజాబ్ మాదిరిగా తెలంగాణ క్యాన్సర్ బారిన పడకుండా అప్రమత్తం కావాలని సూచించారు. పురుగు మందుల ఎరువులు ఎక్కువ వినియోగంతో అన్నదాతలు క్యాన్సర్, అనేక రకాల జబ్బుల బారిన పడుతున్నారని తెలిపారు. రైతాంగం సేంద్రియ వ్యవసాయం బాట పట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

# వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ వివాదం

(మొదటి పేజీ తరువాయి)



భక్తుల దర్శనాల కోసం భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వామివారికి సమర్పించే అన్ని రకాల ఆర్జిత సేవలు, కోడె మొక్కులు, అభిషేకాలు, అన్నపూజ, నిత్యకల్యాణం, చండీహోమం తదితర మొక్కులు చెల్లించుకునేందుకు భీమేశ్వర సన్నిధిలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. శ్రీరాజరాజేశ్వర ఆలయంలో కేవలం ఏకాంత సేవలు మాత్రమే నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తులందరూ దీనికి సహకరించాలని అధికారులు కోరారు. అయితే రాజన్న ఆలయ విస్తరణలో భాగంగా దర్శనాల నిలిపివేత కొన్ని నెలలు పాటు కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దర్శనాల నిలిపివేతపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. ఉన్నపళంగా భక్తుల దర్శనాలు నిలిపివేయడంపై సంజయ్ అసహనం వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కోసం వచ్చే భక్తులను భీమన్న దేవాలయానికి వెళ్ళ మనడంపై అభ్యంతరం తెలిపారు. ముందస్తుగా ప్రకటన చేయకుండా భక్తులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో ఆలయ అధికారులకు బండి సంజయ్ ఫోన్ చేయడంతో మళ్లీ దర్శనానికి అధికారులు అనుమతిచ్చినట్టు తెలుస్తోంది. దీంతో, ఆర్జిత సేవల తరలింపుపై సందిగ్ధత నెలకొంది.
మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణలో భాగంగా హడావిడిగా భీమన్న ఆలయానికి మార్చేస్తున్నట్టుగా ప్రకటన విడుదల చేయడంపై బీజేపీ శ్రేణులు భగ్గుమన్నాయి. ఆలయ ఆర్జిత సేవలను భీమన్న ఆలయానికి మార్చడాన్ని నిరసిస్తూ వేములవాడలో బీజేపీ శ్రేణులు.. ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దీంతో, పోలీసులు వారిని అడ్డుకున్నారు.

# జోర్డాన్‌లో చిక్కుకున్న గల్ఫ్ కార్మికులకు అండగా ఉంటామని హరీశ్‌రావు హామీ

(మొదటి పేజీ తరువాయి)



కార్మికుల ఇబ్బందులు తమ దృష్టికి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు హరీశ్‌రావు.
మరోవైపు.. బీఆర్ఎస్ పార్లమెంటరీ నాయకులు, రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి.. విదేశీ వ్యవహారాల శాఖ అధికారులతో మాట్లాడుతున్నారని తెలిపారు. ఎలాగైనా కార్మికులని తెలంగాణకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని, అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు. ఏడాది క్రితం ఉపాధి కోసం వెళ్లి జోర్డాన్‌లో 12 మంది తెలంగాణ వలస కార్మికులు చిక్కుకున్నారని పేర్కొన్నారు హరీశ్‌రావు.
ఈ సందర్భంగా హరీశ్‌రావుతో కార్మికులు ఫోన్‌లో మాట్లాడారు. దేశం కాని దేశంలో బిక్కుబిక్కుమంటూ నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన గల్ఫ్ కార్మికులం బతుకుతున్నామని వివరించారు. అక్కడే ఉండి బతికేందుకు చేతిలో డబ్బులు లేక, కంపెనీ అనుమతి ఇవ్వకపోవడంతో తిరిగి స్వదేశానికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని హరీశ్‌రావుకి గోడు వెళ్లబోసుకున్నారు కార్మికులు. ఎలాగైనా తమను తెలంగాణలో ఉన్న కుటుంబసభ్యుల వద్దకు చేర్చాలని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.
సైనికుల సేవ గొప్పది: హరీశ్‌రావు
మరోవైపు.. సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో జరుగుతున్న సిద్దిపేట జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం ఇవాళ (ఆదివారం) జరిగింది. ఈ కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. 'దేశం కోసం మీరు చేసే సేవ గొప్పది. మిలిటరీలో ఉండే క్రమశిక్షణ అందరికీ ఆదర్శం. ఇతర ప్రాంతాల్లో మీరు ఉద్యోగం చేస్తే.. మీ పిల్లలు ఇక్కడ నాన్ లోకల్ అవుతున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి పెట్టాలి. సైనికులు దేశం కోసం పని చేస్తారు.. అందుకే మీరంటే అందరికీ ఆదర్శం. తప్పకుండా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యలకి పరిష్కారం చూపిస్తాం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



## గీతా హుండై షోరూం వారి ఆల్వేస్ అరౌండ్ క్యాంప్ కు ప్రారంభం

**మల్లాపూర్, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** మల్లాపూర్ డివిజన్‌లోని మై ఫ్లవర్ అపార్ట్‌మెంట్స్ ప్రాంగణంలో గీతా హుండై షోరూం ఆధ్వర్యంలో "ఆల్వేస్ అరౌండ్ క్యాంప్" కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రారంభించి, హుండై సంస్థ అందిస్తున్న కస్టమర్ సర్వీస్ కార్యక్రమాలను అభినందించారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ, "కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించడంలో గీతా హుండై సంస్థ ఎల్లప్పుడూ ముందుంటోంది. వాహన సేవలలో విశ్వసనీయత, సమయపాలన, వినియోగదారుల సంతృప్తి వంటి అంశాలు అత్యంత ముఖ్యమైనవి. ఇలాంటి క్యాంపులు ప్రజలకు మరింత సౌకర్యం కలిగిస్తాయి" అని అన్నారు.క్యాంప్‌లో భాగంగా వాహనాలకు ఉచిత తనిఖీ, ఇంజిన్ ఆయిల్ స్థాయి, బ్రేక్ సిస్టమ్, బ్యాటరీ, టైర్లు, ఎసి ఫిల్టర్ వంటి పలు సర్వీసులు నిర్వహించబడ్డాయి. వాహన యజమానులకు సలహాలు, రాయితీ ఆఫర్లు కూడా అందించబడినట్లు షోరూం జనరల్ మేనేజర్ అబ్దుల్ హమీద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వీస్ మేనేజర్ మిస్కిన్ పాషా, టెక్నికల్ టీం సభ్యులు, యాజమాన్య ప్రతినిధులు, వాహన యజమానులు, స్థానికులు పాల్గొన్నారు.క్యాంప్ ద్వారా గీతా హుండై కస్టమర్లతో అనుబంధాన్ని బలోపేతం చేస్తూ, మరింత మెరుగైన సేవలు అందించడానికి సంకల్పబద్ధంగా ఉన్నట్లు యాజమాన్యం తెలిపింది.



## నమిండ్ల రవీందర్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

- 55వ డివిజన్ బీఆర్ఎస్ కమిటీ సంతాపం.

**హసన్ పర్తి, అక్టోబర్ 12(తెలంగాణ ముచ్చట్లు):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ కోమటిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ క్రియాశీల కార్యకర్త,డివిజన్ ఎస్సీ విభాగ అధ్యక్షుడు,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల రవీందర్ గుండెపోటుతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం కన్నుమూశారు. నమిండ్ల రవీందర్ మరణ వార్తతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్థివదేహానికి 55వ డివిజన్ బీఆర్ఎస్ కమిటీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అటికం రవీందర్ గౌడ్,హన్మకొండ జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి కన్వీనర్ సంగాల విక్టరీ బాబు మాట్లాడుతూ నమిండ్ల రవీందర్ పార్టీ కోసం అపారమైన సేవలు చేశారని ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. పార్టీ పరంగా అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తూ భవిష్యత్తులో ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే, రవీందర్ సేవలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి, పార్టీ తరఫున కూడా కుటుంబానికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమారం గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నాతి సమ్మయ్య, డివిజన్ యూత్ అధ్యక్షుడు గుంజే సాయి కుమార్, సీనియర్ నాయకులు పొరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోగుల రమేష్,బూర రామకృష్ణ,నమిండ్ల రవీందర్, పల్లపు రవికుమార్,అటికం శివరాం,కొండేటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి పూల వ్యాపారి కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం

**ఖమ్మం బ్యూరో,అక్టోబర్ 12, తెలంగాణ ముచ్చట్లు;** మానవత్వం చాటుకున్న ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ సభ్యులు ఖమ్మం నగరంలో స్థానిక జడ్పీ సెంటర్ అంబెడ్కర్ విగ్రహం ఎదుట పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద ముస్లిం షేక్. మదార్ తన కూతురు సబీయా బేగం వివాహానికి రూ. 25000/ల ఆర్థిక సహాయం ఈరోజు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్. మోయిన్, షేక్. ఖాజా మాట్లాడుతూ. ఖమ్మం నగర పరిధిలో సుమారు మూడు వందల పైబడి వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల పూలు, పూల దండలు, పూల బోకేలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వారిని ఫ్లవర్ మర్చంట్ యూనియన్ అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. పూల వ్యాపారుల కుటుంబాల్లో జరిగే శుభ కార్యాలకు ఈవిధంగా ఆర్థిక సహాయం అందించడం ఆనవాయితీగా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లవర్ మర్చంట్ యూనియన్ సభ్యులు గౌరవ సలహాదారులు షేక్. మైముద్, కార్యదర్శి ఆర్ పీటర్, కోశాధికారి శాబాస్ అహ్మద్, కన్వీనర్ షేక్. ముజాయిద్దిన్, కార్యవర్గ సభ్యులు షేక్ నాగుల్ మీరా, వై వినోద్, డి.శేఖర్, షేక్. ఈసూబ్, కృష్ణ వేణి, లాల్ బీ, జానిబీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలియో కేంద్రాలు పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

- ప్రతి తల్లిదండ్రి తమ చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలి: కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):**







ఉప్పల్ డివిజన్ శాంతినగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయించారు.రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, "0 నుండి 5 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు ప్రతి తల్లిదండ్రి తప్పక పోలియో చుక్కలు వేయించాలి. పోలియోను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. పోలియో రహిత భారత నిర్మాణం మనందరి బాధ్యత" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ తుమ్మల దేవి రెడ్డి, అల్వాల భాస్కర్, కట్టపల్లి విజయ్ కుమార్ గుప్తా, జనగాం రామకృష్ణ, అలుగుల అనిల్ కుమార్, కుషాంగల్లా సతీష్, మహిళ నాయకులు రూతమ్మ, మహిళ అధ్యక్షులు రేణుక, కవిత తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఏజీపీ హంసు వర్మ నిశ్చితార్థానికి హాజరైన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి

**వనపర్తి,అక్టోబర్12(తెలంగాణ ముచ్చట్లు):**





వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) హంసు వర్మ రాధిక నిశ్చితార్థ వేడుక రంగారెడ్డి జిల్లా కందుకూర్ సమీపంలోని బి.ఆర్.ఆర్. గార్డెన్‌లో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ వేడుకకు నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి ,బంధుమిత్రులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యంగా నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి వారు హంసు వర్మరాధిక జంటకు పుష్పగుచ్ఛాలు అందించి ఆశీస్సులు అందజేశారు.వేదికను పూలతో అలంకరించడం, సాంప్రదాయ వాతావరణంలో జరిగిన ఈ వేడుకకు సందడి వాతావరణం నెలకొంది. వధూవరుల కుటుంబ సభ్యులు, మిత్రులు, ఆత్మీయులు అందరిని ఆతిథ్యంతో ఆహ్వానించారు.నిశ్చితార్థ వేడుకలో ముఖ్య అతిథులుగా ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని హంసు వర్మ సేవాభావం, న్యాయరంగంలో ఆయన కృషి, వినయశీలతను ప్రశంసించారు. హంసు వర్మ – రాధిక జంట జీవితంలో ఆనందం, సౌభాగ్యం నిండాలని అందరూ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, బంధుమిత్రులు, స్నేహితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఓ రాజకీయ కుట్ర

- చైతన్యమైన దళితుల మధ్య రిజర్వేషన్ల పేరుతో వర్గపోరుకు నాంది
- శాస్త్రీయత లేని రాష్ట్ర జనాభా లెక్కలతో ఎస్సీ రిజర్వేషన్లు..?
- మాల సామాజిక నేతల్లారా... రాజకీయ చెంచాగిరి వదిలేసి జాతిపట్ల ఉద్యమ పోరుకు మద్దతుగా నిలవండి
- విలేకరుల సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 12 , తెలంగాణ ముచ్చట్లు;**







ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర జరిగిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అండ్ రాక్స్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ... దళితులకు రిజర్వేషన్ పేరుతో పడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా వర్గీకరణ పేరుతో వాటాలు, సామాజిక న్యాయం ? మిగతా వాటికి అక్కర్లేదా? రేవంత్ రెడ్డి, చంద్రబాబు అనుభవించే ముఖ్యమంత్రి పదవికి సామాజిక న్యాయం అక్కర్లేదా..? వారు జనాభా దామాషా ప్రకారం ముఖ్యమంత్రి పదవులను ఇచ్చేస్తారు అని ప్రశ్నించారు..? ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని ప్రధాని మోడీ దేశం మొత్తం చేశాడని విమర్శించారు. శాస్త్రీయతలేని రాష్ట్ర జనాభా లెక్కలతో ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోందని, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ జీ అని నిలదీశారు. అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ ఉపకులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు..? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించి నిలదీశారు. తెలంగాణ, ఆంధ్ర ముఖ్యమంత్రులు రేవంత్, చంద్రబాబు మాల సామాజిక వర్గంపై కుట్రపన్ని అణిచి వేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోర అన్యాయం అన్నారు. చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు, రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప, జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాల న్నారు. రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగులరా.. మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి, మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండని గొంతెత్తారు. తెలుగు రాష్ట్రాల్లో మాల సామాజికవర్గం పూర్తిగా ఉనికిని కోల్పోయామని, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామ ప్రభాకర్ రావు, బల్లెం లక్ష్మణ్, మిరియాల బాలశౌరి, తోట దుర్గాప్రసాద్, కనికెళ్ళ నాని, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం నర్సంపేటలో జాతీయ రహదారి దిగ్బంధం

- హైకోర్టు స్టే నిర్ణయానికి వ్యతిరేకంగా బీసీ సంఘాల ఆందోళనకు పిలుపు
- బీసీ రిజర్వేషన్ల పోరాట కమిటీ ఆధ్వర్యంలో దిగ్బంధం
- అమరవీరుల జంక్షన్ వద్ద భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం
- బీసీ కుల సంఘాల ఐక్యతతో విజయవంతం చేయాలని నాయకుల పిలుపు



**నర్సంపేట,అక్టోబర్12(తెలంగాణ ముచ్చట్లు):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లకు హైకోర్టు విధించిన స్టే నిర్ణయానికి వ్యతిరేకంగా, నర్సంపేటలో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రహదారి దిగ్బంధం జరగనుంది. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని డ్ఫోడిల్స్ హైస్కూల్ కమిటీ హాలులో బీసీ రిజర్వేషన్ల పోరాట కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం జరిగింది.ఈ సమావేశంలో బీసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్‌తో పాటు కుల సంఘాల ప్రముఖులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, బీసీ హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. హైకోర్టు తీర్పు బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని, రిజర్వేషన్లు కాపాడే వరకు పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.
అమరవీరుల జంక్షన్ వద్ద జరగనున్న జాతీయ రహదారి దిగ్బంధాన్ని నర్సంపేట పట్టణంతో పాటు మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్, మహాదేవుని జగదీష్, కొల్లూరి లక్ష్మినారాయణ, గుంటి సంజీవ, చింతల నరేందర్, ఎలకంటి విజయ్ కుమార్, రామగిరి రవి, గట్ల నాగేశ్వర రావు, ఓర్సు సాంబయ్య, చిలువేరు కొమ్మాలు, కందికొండ కుమారస్వామి, కోల వెంకటేశ్వర్లు, మద్దెల శ్రీనివాస్, దూదిమట్ల మల్లికార్జున్, వేల్పుల కన్నయ్య, లక్కర్తి రమేష్, గాండ్ల శ్రీనివాస్, ముదురుకోళ్ల రాజు, పుల్లూరి లక్ష్మినారాయణ, ఎంగళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి

**హనుమకొండ,అక్టోబర్12 (తెలంగాణ ముచ్చట్లు):**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. హనుమకొండలోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి పొంగులేటి దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముందుగా రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కూడా దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలు అర్పించి ఘన నివాళి తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు..
# హైడ్రాకు ఫిర్యాదు

**ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి**



**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు) :** ప్రభుత్వ భూములను కబ్జా చేయాలనే ప్రయత్నాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని సర్వే నంబర్లు 199/1, 376లో ఉన్న ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేసినట్లు ఆమె చెప్పారు. 'లావణ్య పట్టా' పేరుతో ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలనే కొందరి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మిగడ్డ మారుతి నగర్ ప్రాంతంలోని సుమారు ఎకరన్నర ప్రభుత్వ స్థలంలో ఇప్పటికే కొంతమంది డూప్లెక్స్ ఇళ్లు నిర్మించారని, ప్రస్తుతం దాదాపు 12 గుంటల భూమి మాత్రమే మిగిలి ఉందని పేర్కొన్నారు.ఈ ఘటనపై కాప్రా తహసిల్దార్ సుచరిత కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్రమార్కులు యదేచ్ఛగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తుండటాన్ని ఖండించిన ఆమె, ఈ వ్యవహారంపై తక్షణ విచారణ జరిపి, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని ప్రజా ప్రయోజనాలకు కాపాడాలని హైడ్రా అధికారులను కోరారు.

## సాగు నీటి ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ అబద్ధ ప్రచారంతో కాలం గడుపుతోంది

**మాజీ డిప్యూటీ సిఎం తాటికొండ రాజయ్య**



**హనుమకొండ,అక్టోబర్12(తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.శనివారం వరంగల్‌కు వచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించేందుకు వెళ్లి రాజకీయ వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ తీరును ప్రతిబింబిస్తోందని రాజయ్య అన్నారు. సాగు నీటి ప్రాజెక్టులపై మంత్రి చేసిన వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలతో నిండిపోయాయని ఆయన పేర్కొన్నారు.

"కేసీఆర్ కృషితో కాళేశ్వరం ప్రాజెక్ట్ 'కూలేశ్వరం' అని ఉద్దేశ్య భ్రమలో ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికీ ప్రాజెక్టుల మరమ్మత్తులు చేపట్టడం లేదు. 22 నెలలుగా కొత్త ప్రాజెక్ట్ ప్రారంభం కాలేదు, ఇప్పటికే 90% పూర్తయిన దేవాదుల ప్రాజెక్ట్‌కి ఒక్క పైసా మంజూరు కాలేదు," అని రాజయ్య పేర్కొన్నారు.తరువాత, నక్కల్ఉప్పుగల్లు కాలువ కోసం 1015 కోట్లు, సమ్మక్క-సారలమ్మ బరాజ్ పనులు 2121 కోట్లతో పూర్తవనున్నా కేంద్రం, ఛత్తీస్‌గఢ్ అనుమతులు లేకపోవడం, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రెండు పిల్లర్లు కుంగినా మరమ్మత్తులు జరగకపోవడం వంటి నిర్లక్ష్యాలను ఆయన వివరించారు.

రాజయ్య తెలిపారు, "ప్రాజెక్టులు ప్రజల కోసం కాకుండా కమీషన్ల కోసం రూపకల్పన చేయడం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. దేవాదుల ప్రాజెక్ట్ 90% పూర్తయింది, సమ్మక్క-సారలమ్మ బరాజ్ బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా పూర్తయింది. గత 22 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేయలేదు ."డా. తాటికొండ రాజయ్య, రైతుల సంక్షేమం, సాగు నీటి హక్కు కోసం కేసీఆర్ పోరాటాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరవరని, బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే రైతుల పక్షపాత పాలన అందించగలదని చెప్పారు.

## రేవంత్ రెడ్డి బీసీలను మళ్లీ మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారు

**బిఆర్ఎస్ ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య**



**ఖిల్లాఘనపూర్,అక్టోబర్12(తెలంగాణ ముచ్చట్లు):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ వర్గాల హక్కులను దుర్వినియోగం చేస్తున్నారని ఖిల్లా ఘనపూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య తీవ్రంగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల బీసీ రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపదెబ్బ కొట్టిందని గుర్తుచేశారు. అయినప్పటికీ, ప్రభుత్వం సుప్రీంకోర్టు పేరుతో మరోసారి బీసీలను మోసం చేయాలని ప్రయత్నించడం దురదృష్టకరమని ఆయన అన్నారు.రాళ్ల కృష్ణయ్య మాట్లాడుతూ, "హైకోర్టు లేదా సుప్రీంకోర్టు కొత్త చట్టాలను అమలు చేయవు. కొత్త చట్టాలు అమల్లోకి రావాలంటే పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొంది, రాష్ట్రపతి ఆమోదం పొందాలి. కానీ రేవంత్ రెడ్డి చట్టపరమైన అవగాహన లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు," అని విమర్శించారు.అలాగే, "కేవలం ఓట్ల కోసం బీసీలను మోసం చేసే కాంగ్రెస్ పార్టీ నాటకం ప్రజలు గుర్తించాలి. బీసీలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు — అందరూ ఈ మోసానికి బలి కాకూడదు. ప్రతి గ్రామంలో ప్రజలు ఈ తప్పుడు రాజకీయాలను ఎదుర్కొని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి," అని ఆయన పిలుపునిచ్చారు.రాళ్ల కృష్ణయ్య చివరగా, "బీసీలకు నిజమైన న్యాయం కావాలంటే పార్లమెంట్‌లో చట్టం తీసుకురావడం ద్వారానే సాధ్యమవుతుంది. మోసపూరిత రాజకీయాలతో కాదు," అని అన్నారు.

# బొడ్రాయి బోనాల పండుగ వేడుకలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

**ప్రత్యేక పూజలు భక్తి, సంస్కృతి కలయికగా ఉత్సాహంగా సాగిన వేడుకలు**



**హయత్‌నగర్, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** హయత్‌నగర్‌లో భక్తి శ్రద్ధలతో బొడ్రాయి బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం పౌరాణిక పరంపరను ప్రతిబింబించే ఈ ఉత్సవం, ఈసారి మరింత వైభవంగా నిర్వహించబడింది. పల్లెలో, పట్టణాల్లో ప్రజలు నిండుగా పాల్గొని అమ్మవారిని భక్తితో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారిని దర్శించుకున్న ఈటల రాజేందర్, భక్తులతో కలసి బోనాలు సమర్పించారు.

పూజ అనంతరం ఆయన మాట్లాడుతూ "మనిషికి నాభి ఎంత ప్రాముఖ్యమో, ఊరికి బొడ్రాయి అంతే ప్రాధాన్యత కలిగినది. ఈ పండుగ కేవలం ఆచారం మాత్రమే కాదు, సాంప్రదాయానికి, గ్రామ సంస్కృతికి ప్రతీక. ప్రతి గ్రామంలో ఉన్న గ్రామదేవతలు ప్రజల ఆరోగ్యాన్ని, పంటల పుష్కలతను కాపాడే దైవస్వరూపాలు. అమ్మవార్లకు బోనాలు సమర్పించడం మన భక్తి భావానికి నిదర్శనం," అని పేర్కొన్నారు.అలాగే ఆయన మరింతగా వివరించారు "స్త్రీ శక్తి పూజ్యమైన దేశం భారతదేశం. భూమాత, భూతల్లి, అమ్మవారు అన్నీ ఒకే తల్లితనానికి ప్రతిరూపాలు. మనం స్త్రీలను గౌరవిస్తూ, సనాతన ధర్మాన్ని ఆచరిస్తే సమాజం సుభిక్షంగా ఉంటుంది," అని అన్నారు. బొడ్రాయి తల్లికి తోడుగా గ్రామాల్లో పూజించే గ్రామ దేవతల ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఆయన, ప్రజలందరూ ఐక్యంగా పండుగలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.స్థానిక నాయకులు నక్క దర్శన్, రమేష్ గౌడ్, నరసింహారెడ్డి, బాలరాజు, రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షులు సామారంగారెడ్డి, నాయకులు కొప్పుల నరసింహారెడ్డి, కళ్యాణ్ రవీందర్ రెడ్డి, కార్పొరేటర్లు ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, లచ్చిరెడ్డి, రాధక్క తదితరులు పాల్గొన్నారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.సంప్రదాయ వాయిద్యాలు, డప్పులు, కోలాటాలతో పండుగ వాతావరణం అలరించింది. హయత్‌నగర్ చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి ఆలయ ప్రాంగణాన్ని నిండించారు.

పండుగ అనంతరం ఈటల రాజేందర్ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించి, ప్రజలతో ఫోటోలు దిగారు.

# భారత్,స్విస్ పార్లమెంటరీ బంధానికి కొత్త దిశ

- హైటీ మీటింగ్‌లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**న్యూ ఢిల్లీ,అక్టోబర్12(తెలంగాణ ముచ్చట్లు):**

భారత్-స్విట్జర్లాండ్ పార్లమెంటరీ సంబంధాలను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా తీసుకున్న హైటీ సమావేశం న్యూ ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ హోటల్‌లో జరిగింది. ఈ సమావేశంలో స్విట్జర్లాండ్ పార్లమెంటేరియన్ల ప్రతినిధి బృందంతో పాటు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కూడా పాల్గొన్నారు.

భారత్-టిబెట్ సమన్వయ కార్యాలయం ఆధ్వర్యంలో, జెనీవాలోని టిబెట్ బ్యూరో తరఫున ఈ హైటీ మీటింగ్ నిర్వహించబడింది. ప్రజాస్వామ్య విలువల ప్రోత్సాహం, ఇరుదేశాల మధ్య పరస్పర అవగాహన పెంపు, మరియు సామాజిక-ఆర్థిక రంగాల్లో సహకారం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి.

ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, భారత్ మరియు స్విట్జర్లాండ్ మధ్య ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, శాంతి, అభివృద్ధికి పరస్పర సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. రెండు దేశాల పార్లమెంటేరియన్లు అనుభవాలను పంచుకోవడం ద్వారా సామాజిక, ఆర్థిక రంగాల్లో బలమైన బంధం ఏర్పడుతుందని అన్నారు.

తరువాత స్విస్ ఎంబసీ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో నిర్వహించిన "స్విస్ ఆర్ట్ నైట్" కార్యక్రమంలో కూడా డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమానికి వివిధ దేశాల పార్లమెంటు సభ్యులు, రాయబారులు, మరియు సాంస్కృతిక ప్రతినిధులు హాజరై భారత్-స్విస్ స్నేహ బంధాన్ని మరింత బలపరిచారు.

## కీసరంలో బోనాల పండుగకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**కీసర, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు)**

మేడ్చల్ నియోజకవర్గ మాజీ మంత్రి శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గం కీసర మండల కేంద్రంలో నిర్వహించిన నాభి శిలా ప్రతిష్ట బొడ్రాయి పండుగ మరియు బోనాల పండుగలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.బోనాల పండుగ అనేది తెలంగాణలో వినియోగించే సాంప్రదాయ పండుగల్లో ఒకటి, ఇది మోసపుట, రాత్రి బోనాలు, మంత్ర పూజలతో సాగుతుంది. పండుగ సందర్భంగా సమూహాలుగా మట్టి బోనాలు, యాపాకు చుట్టుకొమ్మలు, కాయలు, పండ్లు, పువ్వులు అమర్చి పూజలు జరుగుతాయి. ఈ పండుగ ప్రత్యేకంగా సమూహంలో కుటుంబ, గ్రామస్థుల మధ్య ఐక్యతను పెంపొందించేలా ఉంటుందని పేర్కొనవచ్చు. చామకూర మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులు, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పండుగ ఉత్సాహాన్ని ఎత్తిచ్చారు. పండుగను సాంప్రదాయ రీతిలో జరుపుకోవడం గ్రామస్థుల సంస్కృతి, ఐక్యతను మరింత ప్రదర్శించినట్టు జరిగింది.





## ఆర్‌టీసీ విసి,ఎండి నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పరకాల డిపో ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ

**హనుమకొండ,అక్టోబర్12 (తెలంగాణ ముచ్చట్లు):**




టీఎస్ ఆర్‌టీసీ వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఐపీఎస్ అధికారి వై. నాగిరెడ్డి హనుమకొండ ఆర్.ఎం. కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా పరకాల డిపో ఎస్సీ-ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

డిపో ప్రెసిడెంట్ లావుడియా గోవర్ధన్ నాయక్, డిపో సెక్రటరీ ఈ.ఆర్. ప్రసాద్ నేతృత్వంలో కమిటీ సభ్యులు ఎండి వై. నాగిరెడ్డికి పూల మొక్క (రీప్లాంట్) బహుకరించి, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు, సేవా నిబంధనల్లో మెరుగులు, మరియు సంక్షేమ చర్యల అమలు వంటి అంశాలపై మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ దేవేందర్, రీజినల్ సెక్రటరీ కే. నాగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.ఎస్. కుమార్ ఆధ్వర్యంలో పలువురు జోనల్ నాయకులు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎండి వై. నాగిరెడ్డి కార్మికుల అభ్యర్థనలు సమీక్షిస్తామని, న్యాయమైన అంశాలపై సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# ధర్మపురిలో ఆధ్యాత్మిక శోభా

- చాగంటి ప్రవచనానికి ముగ్ధులైన మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్
- ధర్మపురిలో చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనానికి విశేష స్పందన
- మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ సహా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు
- శ్రీ లక్ష్మీనరసింహస్వామి లఘుచిత్రం ప్రోమోను చాగంటి చేతుల మీదుగా ఆవిష్కరణ
- "ఆధ్యాత్మికత జీవనానికి దిశా నిర్దేశం" — మంత్రి అడ్లూరి వ్యాఖ్య






**ధర్మపురి,అక్టోబర్12(తెలంగాణ ముచ్చట్లు):**

ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణ సంఘం శ్రీవారి మఠం ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రవచన చక్రవర్తి, ఆధ్యాత్మిక ప్రేరణదాత బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు రెండవ రోజు ప్రవచనం అందించి భక్తులను మంత్ర ముగ్ధులను చేశారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి పాల్గొని చాగంటి ఆధ్యాత్మిక ఉపన్యాసాన్ని శ్రద్ధగా ఆలకించారు.ప్రవచనానంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కుమారుడు అడ్లూరి హరీశ్వర్ కుమార్ రూపొందించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి లఘుచిత్ర ప్రోమోను బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, "ఆధ్యాత్మికత జీవనానికి దిశా నిర్దేశం చేస్తుంది. భగవద్గీత, పురాణాలు వంటి గ్రంథాలు మానవ విలువలకు మూలస్తంభాలు. చాగంటి గారి ప్రవచనాలు ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, ధార్మిక చైతన్యాన్ని కలిగిస్తున్నాయి," అని పేర్కొన్నారు.

ధర్మపురి భక్తులు, ప్రజలు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.




# ఘనంగా కాప్రా సర్కిల్ సీఐటీయూ మహాసభలు

**కార్మికుల కంటే యజమానులకే అనుకూలంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి – జె. చంద్రశేఖర్**

**కాప్రా, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** కార్మికుల ప్రయోజనాలను పక్కన బెట్టి యజమానుల కోసం ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం కాప్రా సర్కిల్ సీఐటీయూ మహాసభలను కమలనగర్ లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పి. గణేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న జె. చంద్రశేఖర్ మాట్లాడుతూ – "మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌స్‌గా మార్చి కార్మిక వర్గానికి అన్యాయం చేసింది. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి అంశాల్లో కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు" అని అన్నారు. సర్కిల్ అధ్యక్షుడు పి. గణేష్ మాట్లాడుతూ – "గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన చట్టాల అమలుపై నిర్లక్ష్యం చూపుతోంది. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోంది" అని విమర్శించారు. కార్మికుల శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జి. శ్రీనివాసులు సీఐటీయూ పోరాట చరిత్ర, విశిష్టతను వివరించారు. బి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ కాప్రా సర్కిల్ పరిధిలోని పరిశ్రమలపై దృష్టి సారించి సీఐటీయూను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ కాప్రా సర్కిల్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కాప్రా సర్కిల్ సీఐటీయూ కన్వీనర్‌గా పి. గణేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ సభ్యులుగా కొండల్ రెడ్డి, మణికంఠ, నరసింహ, కృష్ణ, సుధాకర్, రమేష్, ఆదం, బీమా, రవీందర్ రెడ్డి, యాదగిరి, అశోక్, దుర్గయ్య, శాంతకుమారి, ఎల్లమ్మ, రామకృష్ణ, రాజిరెడ్డి, ఖాజా, మహేష్, వెంకట్రావు తదితరులు ఎన్నికయ్యారు. "కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధ్యం" – పి. గణేష్.నూతనంగా ఎన్నికైన కన్వీనర్ పి. గణేష్ మాట్లాడుతూ – "కార్మిక వర్గం ఐక్యతతో ముందుకు సాగితేనే హక్కులు సాధ్యం అవుతాయి. కాప్రా సర్కిల్ పరిధిలోని పరిశ్రమల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సీఐటీయూ కృషి చేస్తుంది. కార్మిక చట్టాల అమలు, కనీస వేతనాలు, కాంట్రాక్ట్ కార్మికుల దోపిడీ వంటి అంశాలపై సర్కిల్ స్థాయిలో ఉద్యమాలు కొనసాగుతాయి. ప్రతి పరిశ్రమలో సీఐటీయూ యూనియన్ బలపడేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.




# చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండించిన స్ఫూర్తి గ్రూప్

◆ **సనాతన ఉన్మాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్**

**ఏ ఎస్ రావు నగర్, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** పూలే అంబేద్కర్ స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు.పూలే అంబేద్కర్ స్ఫూర్తి గ్రూప్ నాయకుడు పి. మల్లేశ్ మాట్లాడుతూ, "దేశంలో మతోన్మాద శక్తులు పెట్రేగిపోతున్నాయి. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై సనాతన మతోన్మాది దాడి చేయడం భారత రాజ్యాంగంపై దాడి చేసినట్లే. కులవివక్ష దేశంలో మరింత గా బలపడుతున్నది. దానికి వ్యతిరేకంగా గట్టిగా నిలిచిన గవాయ్‌పై అమానుష దాడిని తీవ్రంగా ఖండించాలి" అన్నారు.ఇక నాయకుడు కే. మల్లేశం మాట్లాడుతూ, "మతోన్మాద శక్తులు నేడు రాజ్యమేలుతున్నాయి. రాజ్యాంగ వ్యవస్థలపై ఆధిపత్యం చెలాయిస్తూ భారత రాజ్యాంగాన్ని నాశనం చేసే కుట్ర జరుగుతోంది. చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి ఆ కుట్రలో భాగమే. అటువంటి మతోన్మాదిని సమర్థించే వారూ ఉన్నారు. ఈ దుర్మార్గత్వాన్ని ఎదుర్కోవడానికి ప్రజాతంత్ర వాదులు పెద్ద ఎత్తున పోరాటం చేయాలి" అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శివన్నారాయణ, ఉదయ భాస్కర్, వెంకటేశ్వరరావు, నగేష్, గోవింద్, కోమటి రవి, బిక్షపతి, అబ్దుల్ రహీం, గగన్ కుమార్, గుమ్మడి హరిప్రసాద్, గొడుగు యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలు "చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండించాలి", "సనాతన ఉన్మాదిని శిక్షించాలి", "భారత రాజ్యాంగం రక్షించాలి", "మతోన్మాదం నశించాలి" అంటూ నినాదాలు చేశారు.కార్యక్రమానికి ముందుగా జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో, పి. మల్లేశం నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎం. భాస్కర్ రావు, యాకూబ్, యాదగిరి, రహీం, గగన్ కుమార్, నగేష్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్పారావుపేటలో ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో.. పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం

**అశ్వారావుపేట, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** దమ్మపేట మండలం అప్పారావుపేటలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఆదివారం ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, రైతులతో ఆత్మీయంగా చర్చించారు. ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తదితరులు హాజరయ్యారు.



రైతులతో జరిగిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ, తెలంగాణ వ్యవసాయ రంగంలో గేమ్‌చేంజర్‌గా ఆయిల్ పామ్ సాగు నిలుస్తోందని, త్వరలోనే తెలంగాణ దేశానికి ఆయిల్ పామ్ హబ్‌గా మారబోతోందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు వలన దేశానికి అవసరమైన వంట నూనెల దిగుమతులను తగ్గించి స్వయం సమృద్ధి సాధించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఏడాది లక్ష కోట్ల రూపాయల విలువైన పామాయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నాం, ఈ పరిస్థితిని మార్చే సామర్థ్యం మన రైతుల్లోనే ఉంది అని మంత్రి అన్నారు. మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఫ్రూట్ బంచ్ క్రషింగ్ సాధించిన ఆయిల్‌ఫెడ్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. అప్పారావుపేట ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేట్ (ఓఈఆర్) పామాయిల్ గెల్లల ధర నిర్ణయానికి దేశస్థాయి బెంచ్‌మార్క్‌గా మారిందని తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా నిర్ణయించామని మంత్రి స్పష్టం చేశారు. రసాయన ఎరువులు, యూరియా అధికంగా వాడడం వల్ల క్యాన్సర్ వంటి మహమ్మారులు విస్తరిస్తున్నాయని, పంజాబ్‌లా తెలంగాణ కూడా ఆ పరిస్థితి రాకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పురుగుమందులు, ఎరువుల విచ్చలవిడిగా వినియోగం అనేక రకాల వ్యాధులకు కారణమవుతోందని, రైతాంగం సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లాలని తుమ్మల పిలుపునిచ్చారు.





# సత్తుపల్లిలో "ఓటు చోర్" కార్యక్రమంపై బీజేపీకి ఘాటు ఖండన

**సత్తుపల్లి, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన "ఓటు చోర్" కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భాస్కర్ వీరంరాజు మాట్లాడుతూ, నిన్న మొన్న సత్తుపల్లిలో కొంతమంది 'ఓటు చోర్' పేరుతో సంతకాల సేకరణ చేయడం విచారకరం. అసలు ఓటు చోరు ఎప్పుడు జరిగింది? గతంలో గాంధీ వారసత్వాన్ని ఎవరు చోరీ చేశారు? అప్పటి నుంచి ఇప్పటివరకు కుటుంబ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఆరోపణలు సరిగ్గా సరిపోతాయి అని అన్నారు.
సర్దార్ వల్లభభాయ్ పటేల్ ప్రధానమంత్రి కావాల్సిన సందర్భంలో 15 ఓట్ల తేడాతో నెహ్రూను ప్రధాని చేశారు. అది ఓటు చోరు కాదా? ఇందిరా గాంధీ ప్రభుత్వం కూలిపోతుందని తెలిసి అత్యవసర పరిస్థితి విధించి ప్రజాస్వామ్యాన్ని కూలదోసారు. అది ఓటు చోరు కాదా? ప్రస్తుత ముఖ్యమంత్రి ఓటుకు నోటు కేసులో ఉన్నారు —— అది ఏమిటి ?అంటూ ఆయన ప్రశ్నించారు.
అధికారాల కోసం పార్టీలు మారుతూ పదవులు పొందడం మీ రాజకీయ శైలి. మీరు గెలిస్తే ప్రజాస్వామ్యం గెలిచినట్టేనా? బీజేపీ గెలిస్తే ప్రజాస్వామ్యం ఓడిందా? మీ వ్యవహారం 'ఆడలేక బోడి మల్లన్న'లా ఉంది'' అని భాస్కర్ ఎద్దేవా చేశారు. పట్టణ బీజేపీ అధ్యక్షుడు భానోత్ విజయ మాట్లాడుతూ, సత్తుపల్లిలో స్వేచ్ఛగా ఇసుక, మట్టి దందాలు సాగుతున్నాయి. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు వేస్తున్నారు. అధికారుల్ని అడ్డం పెట్టుకొని ప్రజలను భయపెడుతున్నారు. నరేంద్ర మోడీ వ్యక్తి కాదు —— శక్తి. ఆయనతో పోటీ పడినవారికి రాజకీయ భవిష్యత్తే లేకుండా పోయింది అని అన్నారు. బీజేపీ గెలిస్తే ఓట్లు చోరీ చేసినట్టుగా, మేము మాట్లాడితే ప్రజలు నమ్మరనే విధంగా ప్రవర్తించడం హాస్యాస్పదం. ముందుగా సత్తుపల్లిలో అభివృద్ధి పనులు చూపించండి, హామీలు నెరవేర్చండి. 100 పడకల ఆసుపత్రి ప్రారంభించండి. ప్రజలను తప్పుదోవ పట్టించే సంతకాల సేకరణలు మానండి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఆచంట నాగస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ, కార్యదర్శి జోన్ బోయిన కార్తీక్, మాజీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, పరస రాంబాబు, తెనాలి అశోక్, సాయి, మన్నేని నరసింహమూర్తి, వంశీ, మెరుగు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన డివిజన్ అధ్యక్షులు కే శెట్టి ప్రసాద్

**ఏఎస్ రావు నగర్, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గ కాప్రా సర్కిల్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను డివిజన్ అధ్యక్షులు కే శెట్టి ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఐదేళ్ల లోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పక పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. దేశం పూర్తిగా పోలియో రహితంగా మారేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు.పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బందికి భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసిన కే శెట్టి ప్రసాద్ మాట్లాడుతూ, "పోలియోను అంతమొందించాలంటే ప్రతి తల్లిదండ్రుల బాధ్యతగా తీసుకోవాలి. ప్రతి చిన్నారికి రెండు చుక్కల పోలియో వేయడం ద్వారా దేశ ఆరోగ్య భవిష్యత్తును కాపాడవచ్చు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజీజ్, లింగస్వామి, బి. నరసింహ, ఎస్.ఎం. సాహెబ్, రావు, ఎస్.ఎం. పీరా వలి తదితరులు పాల్గొన్నారు.





# సమచార హక్కు చట్టాన్ని పరిరక్షించుకుందాం

**డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్.**

**హసన్‌పర్తి,అక్టోబర్ 12(తెలంగాణ ముచ్చట్లు):** సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించుకొని,భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజు హసన్‌పర్తి మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స.హ చట్టానికి నేటితో ఇరవై సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్, చుంచు రాజేందర్ మాట్లాడుతూ స.హ.చట్టం అవినితి పరుల గుండేల్లో మరఫిరంగని స.హ చట్టం అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోని,అక్రమ అవినితిని నిర్మూలించాలని అన్నారు. సమాచార హక్కు చట్టం, 2005, ఆర్ టి ఐ అనేది ప్రభుత్వ రంగ సంస్థల నుండి సమాచారం పొందడానికి పౌరులకు అధికారాన్నిచ్చే చట్టమే ఆర్ టి ఐ చట్టం.చట్టం వచ్చి 20 సంవత్సరాలు పూర్తవుతున్నందున ఈ నెల 5 నుండి 12 వరకు జరుగుతున్న వారోత్సవాలలో భాగంగా ప్రజలు,ప్రజాస్వామిక వాదులు,విద్యార్థులు, మేదావులు స.హ చట్టాన్ని అద్యయనం చేయాలన్నారు.ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత,జవాబుదారీతనాన్ని ప్రోత్సహిస్తూ అవినీతిని అరికట్టడానికి సమాచార హక్కు చట్టం సహాయపడుతుందన్నారు. ఈ చట్టం ప్రకారం, భారతీయ పౌరులు ప్రభుత్వ సంస్థల వద్ద ఉన్న సమాచారాన్ని,రికార్డులను కోరవచ్చని అన్నారు. ఈ చట్టం వినియోగదారులకు సాధికారతను కల్పించి, ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేస్తుందన్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ) ప్రకారం, ప్రతి భారత పౌరుడు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే హక్కును కలిగి ఉంటాడన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వాల పనితీరులో బహిరంగత, జవాబుదారీతనం పెరుగుతూ సమాచారం సులభంగా అందుబాటులో ఉండటం వల్ల అవినీతిని అరికట్టడానికి ఈ చట్టం ఒక ముఖ్య సాధనమన్నారు. పౌరులు లిఖితపూర్వకంగా సమాచారాన్ని కోరుతూ అభ్యర్థన చేయాలన్నారు. సాధారణంగా సమాచారాన్ని 30 రోజులలోపు అందించాలి, కొన్ని అత్యవసర సందర్భాలలో 48 గంటలలోపు అందించాలన్నారు. కేంద్రంలో సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసి), రాష్ట్రాలలో రాష్ట్ర సమాచార కమిషన్లు ఈ చట్టాన్ని అమలు చేస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ,హసన్‌పర్తి మండల కార్యదర్శి అడేపు రమ, పుల్ల రవి,ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యాయ అవార్డు గ్రహిత కుమారస్వామి,గిద్దే స్వామి,రాజు,కిరణ్,మధు,లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం-13- అక్టోబర్ 2025

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కొలిపాక సతీష్ దరఖాస్తు

- కాంగ్రెస్ పార్టీకి 27 ఏళ్లుగా సేవలందిస్తున్న సతీష్
- ఘనపూర్ మండలంలో ఏఐసీసీ పరిశీలకుల సమక్షంలో దరఖాస్తు
- పార్టీ పట్ల నిబద్ధతతో అవకాశమివ్వాలని అభ్యర్థన
- వివిధ హోదాల్లో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు



**స్టేషన్ ఘనపూర్, అక్టోబర్12(తెలంగాణ ముచ్చట్లు):** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన కొలిపాక సతీష్ దరఖాస్తు సమర్పించారు. ఘనపూర్ మండల కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో జరిగిన సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, షాదనగర్ ఎమ్మెల్యే శంకరయ్య, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆవేజ్ శ్రీకాంత్ యాదవ్‌లకు తన అభ్యర్థిత్వాన్ని సమర్పించారు.
సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల 27 ఏళ్లుగా నిబద్ధతతో పనిచేస్తున్నానని తెలిపారు. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు, వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సేవలందించానని చెప్పారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి, ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశానని వివరించారు.
అలాగే ప్రభాగండ కమిటీ సభ్యుడిగా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ (ఎల్‌డీఎమ్) గా, హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీందేవరపల్లి మండలం జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ కార్యక్రమాల ఇంచార్జ్‌గా పనిచేశానని తెలిపారు. పార్టీకి తన చేసిన సుదీర్ఘ సేవలను గుర్తించి, బీసీ వర్గానికి అవకాశం ఇవ్వాలని కోరారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

- అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు
- ఎస్ ఐ వీరేందర్

**ఖమ్మం బ్యూరో ,అక్టోబర్ 12, తెలంగాణ ముచ్చట్లు;**



గంధసిరి మున్నేటి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను చింతకాని ఎస్ ఐ వీరేందర్ తన సిబ్బందితో కలిసి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్లు మరియు ఓనర్ల పైన వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా కేసులు నమోదు చేసి వాహనాలను కోర్టుకు అప్పజెప్పడం జరుగు తుందని హెచ్చరించారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**వేలేరు,అక్టోబర్12(తెలంగాణ ముచ్చట్లు):**



దేశ వ్యాప్తంగా పోలియో నిర్మూలన కార్యక్రమం భాగంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. ఈ క్రమంలో వేలేరు మండల కేంద్రంలోని గ్రామాల్లో ఆదివారం నాడు పుట్టిన శిశువుల నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఆరోగ్య శాఖ అధికారులు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోలియో నిర్మూలన లక్ష్యంగా ప్రతి ఇంటికి వెళ్లి పిల్లలకు చుక్కలు వేయడం ద్వారా ఆరోగ్య సిబ్బంది విశేష సేవలందించారు. ఆరోగ్య అధికారులు తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తూ ప్రతి పిల్లవాడికి చుక్కలు వేయించడం ద్వారా దేశం పోలియో రహితంగా మారే దిశగా ముందడుగు వేస్తుందని తెలిపారు.



# బీసీ సంక్షేమ సంఘం పాపయ్యపేట గ్రామ కమిటీ ఎన్నిక

**నర్సంపేట,అక్టోబర్12 (తెలంగాణ ముచ్చట్లు):**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం కొత్త గ్రామ కమిటీ ఎన్నికలు ఉత్సాహంగా జరిగాయి. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమల సమక్షంలో కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి.
చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో గ్రామ అధ్యక్షుడిగా మేడి సాయికృష్ణ గౌడ్, ఉపాధ్యక్షుడిగా చెన్నూరి స్వామి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా కందాళ వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులుగా గుర్రం రవి, కోశాధికారిగా మేడి సంతోష్ గౌడ్, కార్యదర్శిగా ఎర వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో మేడి ప్రభాకర్, కత్తి స్వామి, తాళ్ల సమ్మయ్య, బుడిగె నాగయ్య, లింగాల రాంమల్లు, ఉప్పరి స్వామి, బుడిగె వెంకన్న, చీనూరి బిక్షపతి, మీరాల కుమారస్వామి, మొర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో బీసీ సమాజం ఐక్యత, సంక్షేమం, హక్కుల సాధన కోసం కొత్త కమిటీ కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

# లంబాడీల అస్తిత్వం, హక్కుల పరిరక్షణకే మా పోరాటం

- ఎల్.జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం
- కోయ గిరిజన నాయకులు అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఎల్.జేఏసీ విమర్శ
- లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయడం దేశద్రోహమని తీర్మానం
- ఏజెన్సీ భూసంపదలపై అగ్రవర్ణ మాఫియాల దోపిడీకి వ్యతిరేకంగా ఎల్.జేఏసీ హెచ్చరిక
- లంబాడీల హక్కుల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా మహోత్సవ ఉద్యమానికి పిలుపు






**హైదరాబాద్,అక్టోబర్12 (తెలంగాణ ముచ్చట్లు):**
లంబాడీల అస్తిత్వం, హక్కుల పరిరక్షణకు ఎల్.జేఏసీ (లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కోటి బిసిసిఇ కాన్ఫరెన్స్ హాల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎల్.జేఏసీ రాష్ట్ర సమన్వయకర్త జాటోత్ కిషన్ నాయక్ అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు తెలంగాణలోని కొంతమంది కోయ గిరిజన నాయకులు అగ్రవర్ణ పెట్టుబడిదారుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి, రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడీలను తొలగించాలనే డిమాండ్లు చేయడం తీవ్రంగా ఖండించారు. లంబాడీలను దూషిస్తూ విభజన సృష్టించే వారిపై దేశద్రోహం కేసులు నమోదు చేయాలని తీర్మానం చేశారు.
వక్తలు పేర్కొంటూ, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన భూములను ఆక్రమించిన అగ్రవర్ణ మాఫియాలు ల్యాండ్, సాండ్ మాఫియాలతో చేతులు కలిపి గిరిజనుల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు చేస్తున్నాయని తెలిపారు. ఈ కుట్రల వెనుక ఉన్న శక్తులను ప్రజలు గుర్తించి ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.
లంబాడీల అస్తిత్వం, ఆత్మగౌరవం, మరియు ఎస్టీ హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా మహోత్సవ ఉద్యమాన్ని ప్రారంభించి ప్రతి జిల్లాలో లంబాడీల ఐక్యతను బలోపేతం చేయాలని ఎల్.జేఏసీ తీర్మానించింది.
ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ధరావత్ రవీందర్ నాయక్, గుల్లేరు జై సింగ్ రాథోడ్, డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, రాంబాబు నాయక్, బానోత్ సునీల్ నాయక్, గుగులోతు రమేష్ నాయక్, కోరిక మోహన్ సింగ్ నాయక్, వెంకట్ బంజారా, నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ఎల్.జేఏసీ రాష్ట్ర కమిటీ ఎన్నికలు:**
జై సింగ్ రాథోడ్ (వరంగల్), జాటోత్ కిషన్ నాయక్ (వరంగల్), డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ (హైదరాబాద్), ఆముగోత్ రాంబాబు నాయక్ (భద్రాద్రి కొత్తగూడెం), మూడవత్ ధర్మానాయక్ (హైదరాబాద్), ధరావత్ ప్రేమ్‌చంద్ నాయక్ (ఖమ్మం), ధరావత్ గణేష్ నాయక్ (యాదాద్రి భువనగిరి), రాంబాల్ నాయక్ (మహబూబ్‌నగర్), శోభన్ నాయక్ (ఖమ్మం), రామారావు నాయక్ (ఆదిలాబాద్), రాందాస్ నాయక్ (ఆదిలాబాద్), బానోత్ కృష్ణ నాయక్ (నల్లగొండ), రమేష్ నాయక్ (హైదరాబాద్), రేఖ్యా నాయక్ (గద్వాల-జోగులాంబ), అజ్మీర ఫుల్ సింగ్ నాయక్ (భూపాలపల్లి), గుగులోత్ రాజు నాయక్ (కరీంనగర్), బానోత్ మహేందర్ నాయక్ (జనగాం) ఎన్నికయ్యారు. లంబాడీల హక్కుల రక్షణ కోసం ఏర్పడిన ఈ కొత్త రాష్ట్ర కమిటీ, రాబోయే రోజుల్లో ఎస్టీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం విస్తృత ఉద్యమ కార్యాచరణను ప్రారంభించనున్నట్లు నాయకులు తెలిపారు.

# ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ,అక్టోబర్12(తెలంగాణ ముచ్చట్లు):**






ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ప్రతి పౌరుని బాధ్యత. భవిష్యత్తులో వారు ఎలాంటి ఆరోగ్య సమస్యలకు గురికాకుండా ఉండాలంటే ప్రతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. 1995 నుండి దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని నిర్వాహిస్తున్నారు. పట్టణ పరిధిలో దాదాపు 150 పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రతి ఇంటిలోని పిల్లలకు చుక్కలు వేయించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత," అని తెలిపారు.
వరంగల్ మేయర్ గుండు సుధారాణి తల్లిదండ్రులు తమ పిల్లలకు చుక్కలు తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు, జిల్లాలో సుమారు 85,000 ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారని, వీరందరికీ పోలియో చుక్కలు వేయడానికి 472 కేంద్రాలను ఏర్పాటుచేశారు.
కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, మెప్మా మహిళా సమాఖ్య, నర్సింగ్ విద్యార్థులు, మున్సిపల్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. రాష్ట్ర పరిశీలకులు జే.వి. శ్రీనివాసరావు, డాక్టర్ ప్రసాద్, అశోక్, పలు పల్స్ పోలియో కేంద్రాలను సందర్శించి కార్యక్రమ అమలును పరిశీలించారు. కార్యక్రమానంతరం కలెక్టర్ ఆసుపత్రి వార్డులను సందర్శించి బాలింతల ఆరోగ్య స్థితిని, తల్లిదండ్రులకు అందుతున్న వైద్య సేవలను తనిఖీ చేశారు. ప్రజలు, తల్లిదండ్రులు పిల్లల రక్షణలో సక్రమంగా స్పందించాలి అని అధికారులు సూచించారు.

# ఘనంగా కీసర లో బొడ్రాయి బోనాలు పండగ వేడుకలు

**కీసర, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):**





కీసర మండలంలోని ప్రసిద్ధ బొడ్రాయి బోనాలు బంగారం మైసమ్మ తల్లి ఆలయంలో ఆదివారం రోజు బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఉదయం తొందరగానే భక్తులు తల్లి దర్శనార్థం తరలివచ్చి ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది. డప్పులు, తాళాలు, కర్రసాములు, పొటూరాజుల ఆటలు, గంగమ్మ జాతరలతో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ చైర్మన్ తుడుం యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుంటోల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో బోనాల వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కీసర పోలీస్ స్టేషన్ సిఐ ఆంజనేయులు, ఎస్సై హరిప్రసాద్ ప్రత్యేక ఆతిథ్యులుగా హాజరై పూజలు చేశారు. అలాగే మాజీ సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, ఎంపీటీసీలు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలు రంగురంగుల బోనాలతో తల్లిని దర్శించుకోవడానికి తరలివచ్చారు. భక్తుల నడుమ "జై మైసమ్మ తల్లి" నినాదాలు మార్మోగాయి. ఆలయ పరిసరాల్లో పోలీసులు విస్తృత బందోబస్తు చేపట్టారు. తల్లికి ప్రత్యేక మహాభిషేకం, పాలాభిషేకం, పుష్పార్చన, మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులందరికీ ప్రసాదం పంపిణీ చేయడంతో పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది. ఆలయ కమిటీ సభ్యులు పండుగ విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ మినీ ఎయిర్‌పోర్ట్‌గా మారనున్న స్టేషన్

- అభివృద్ధి పనులు 80% పూర్తి; డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ నూర్ ద్దిన్,

**మల్కాజ్గిరి, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):**
అమ్రిత్ భారత్ స్టేషన్ స్కీం పథకంలో భాగంగా మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు దాదాపు 80 శాతం పూర్తి అయ్యాయని రైల్వే అధికారులు తెలిపారు. అభివృద్ధి నాణ్యత, ప్రగతి స్థితి, మరియు మిగిలిన పనులను పరిశీలించడానికి డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ నూర్ ద్దిన్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ డి. ప్రసాద్ రావు, మరియు వి. వివేక్ చౌదరి మల్కాజ్‌గిరిలో పర్యటన చేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, ఎస్కెలేటర్లు, లిఫ్ట్స్ వంటి ప్రధాన సౌకర్యాలను పరిశీలించిన ఇంచార్జి పి. నాగార్జున రెడ్డి, సివిల్ పనులను వీరభద్రయ్య, స్టేషన్ ఎలివేషన్ పనులను యస్. కృష్ణమూర్తి, జెడ్.ఆర్.యు.సి.సి మెంబర్ నూర్ తదితర ఇంజినీర్లు సిబ్బందితో కలిసి సమీక్షించారు. డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, "టార్గెట్ సమయానికి అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలి" అని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. టెర్మినల్ 2 వైపు రెండు కొత్త గేట్లు మరియు స్టీల్ ఆర్చ్‌లను ఇప్పటికే ఏర్పాటు చేశారు. మిగతా పనులు పూర్తయిన తర్వాత, మల్కాజ్‌గిరి స్టేషన్ మినీ ఎయిర్‌పోర్ట్ లాంటి ఆధునిక సౌకర్యాలతో భవనంగా మారనుందని రైల్వే అధికారులు వెల్లడించారు. నూర్ ద్దిన్ తెలిపారు, "హైదరాబాద్ డివిజన్‌లో కాచిగూడ్ స్టేషన్ తర్వాత మల్కాజ్‌గిరి స్టేషన్ ప్రాముఖ్యత అసిసిందన్ రెండవ స్థానంలో ఉంది. దీనివల్ల ప్రయాణీకులకు అత్యాధునిక సౌకర్యాలు, వేగవంతమైన రైలు సేవలు లభిస్తాయి."ఇందులో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, ఎస్కెలేటర్లు, లిఫ్ట్స్, ఎలివేషన్, గేట్లు, స్టీల్ ఆర్చ్‌ల వంటి పనులు ప్రధానంగా పూర్తవుతున్నాయి. మిగతా నిర్మాణ పనులు, భవనాల పూర్తి చేయడం, సౌకర్యాల అమరిక పూర్తి అయ్యే సరికి స్టేషన్ పూర్తిగా ప్రారంభం కానుంది.

# ఈశ్వర్ జ్యువెలర్స్ ప్రథమ వార్షికోత్సవం

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 12, తెలంగాణ ముచ్చట్లు:**
ఆదివారం స్థానిక ఖమ్మం నగరంలోని రోటరీ నగర్ పెరుమాల పెట్రోల్ బంక్ ప్రక్కన ఈశ్వర్ జ్యువెలర్స్ ప్రథమ వార్షికోత్సవం జరుపుకొనుటకు సంతోషించుచున్నాము. గత సంవత్సరం 12.10.24ఈశ్వర్ జ్యువెలర్స్ బంగారం ,వెండి నగల షోరూం ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సంవత్సర కాలం పాటు బంధుమిత్రుల శ్రేయోభిలాషుల సహకారంతో ఆదివారం ప్రథమ వార్షికోత్సవం జరుపుకుంటున్నాము మీయొక్క సహకారం ఆదరాభిమానాలు మాకు ఎల్లప్పుడూ ఇదే విధంగా అందిస్తారని ఆశిస్తూ అందించాలని కోరుకుంటూ అందరికీ ఇవే మా నమస్సుమాంజలిలు. ఈ ఈసందర్భంగా ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము . ఈ కార్యక్రమంలో ఈశ్వర్ జ్యువెలర్స్ ఎండి తురికేపల్లి. సుజాత ,శరభలింగం ,లతా నాగ వెంకట అమిత్ ,ఉమా మహేష్ ,దండమూడి గిరిజ, రాము రాజేష్, మోహన్ బాబు మరియు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
సోమవారం-13- అక్టోబర్ 2025


# కనుల పండుగగా వెంకన్న మాస కళ్యాణ మహోత్సవం

**మల్కాజిగిరి, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):**

ఆనంద్ బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో ఆదివారం జరిగిన శ్రీదేవిభూదేవి సమేత శ్రీనివాసుని మాస కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.

ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వెంకటరమణ చార్యులు మరియు తులసి వెంకటరమణ చార్యులు వేద మంత్రోచ్చరణలతో స్వామివారి వివాహ క్రతువును అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చి స్వామివారి దర్శనం పొందారు.ఆలయ ఈఓ ఏబి

రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, మాస కళ్యాణ మహోత్సవం ప్రతి నెలా భక్తులకు ఆశీర్వాదాల విందుగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ క్లర్క్ సంధ్ర సుధాకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.




# వీడిఓస్ కాలనీలో ఉద్రిక్తత

- కార్పొరేటర్ మిక్కిలినేని ఇంటిపై దాడికి యత్నం
- మిక్కిలినేని దంపతులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 12, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం నగరంలోని 54 డివిజన్ వీడిఓస్ కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకోన్నాయి. శనివారం సాయంత్రం నుండి ఆదివారం వరకు ఇదే పరిస్థితి నెలకొనడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ భర్త ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేందర్ పై దాడికి కొంతమంది ప్రయత్నించారని ఆరోపిస్తూ మిక్కిలినేని వర్గీయులు ఆందోళనకు దిగారు. శనివారం సాయంత్రం నుండి కార్పొరేటర్ మంజుల తన వర్గీయులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి పోలీసులు వారికి సర్దిచెప్పి ఆందోళన విరమింప చేశారు. ఆదివారం ఉదయం కొంతమంది వ్యక్తులు మిక్కిలినేని ఇంటిపై దాడికి ప్రయత్నించడంతో పరిస్థితి తిరిగి ఉద్రిక్తంగా మారింది. దాడి జరిగిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ నేపథ్యంలో మిక్కిలినేని వర్గీయులు వారిని అడ్డుకోవడంతో పరిస్థితులు మరింత భయానకరంగా తయారయ్యాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ ఆమె భర్త కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేందర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో ఆయన వర్గీయులు భారీ స్థాయిలో పోలీస్ స్టేషన్ కి చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సమీపంలో కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాటల్లో గత 32 రోజులుగా డివిజన్ పరిధిలో వీడివోస్ కాలనీ లో చెరుకూరి సుజాత చంద్రశేఖర్ దంపతులు రౌడీ లతో ఇష్యు చేస్తున్నారు. నిన్న నా భర్త నరేందర్ పై దాడి చేసి బెదిరించారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ లో వారిపై చర్యలు తీసుకోవాలని కేసు పెట్టాను. నిన్న రాత్రి వరకూ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అయినా మేము శాంతియుతంగా వ్యవహరించాము. ఆదివారం ఉదయం ఓట్ ఫర్ చోరీ కార్యక్రమం జరుగుతుంటే సుజాత చిటికెలు వేసి అవహేళన చేసింది. మేము మరలా నిరసనకు దిగితే మమ్మల్ని స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు రాకేష్ పై డోర్నకల్ రౌడీలు దాడి చేశారు. రాకేష్ పరిస్థితి ఎలా ఉందో కూడా మాకు తెలియట్లేదు. నా డివిజన్ లో రౌడీ మూకలను ఉంచొద్దని ఎన్నిసార్లు మొత్తుకున్నా పోలీసులు పట్టించుకోవట్లేదు. ఖమ్మం లో ఎప్పుడూ లేని విధంగా రౌడీ బ్యాచ్ లు తిరుగుతుండటం స్థానికులను భయాందోళనకు గురి చేస్తోంది. నాకు న్యాయం జరిగే వరకూ నేను పోరాటం చేస్తూనే ఉంటానని తెలిపారు.

# మీ గెలుపు ఓట్ల చోరీ వల్లేనా?

- దమ్ముంటే రాజీనామా చేసి గెలవండి.
- కాంగ్రెస్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి. కోటేశ్వరరావు సవాల్

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 12, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఐదు నియోజకవర్గాల్లో సాధించిన విజయాలపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ విజయాలు ప్రజల తీర్పు వల్ల వచ్చాయా, లేక ఓట్ల చోరీ, ప్రభుత్వ యంత్రాంగ దుర్వినియోగం వల్ల వచ్చాయా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కోటేశ్వరరావు కాంగ్రెస్ నాయకత్వానికి ఘాటు సవాల్ విసిరారు. "మీకు ధైర్యం, నిజాయితీ ఉంటే, మీరు గెలిచిన స్థానాలకు తక్షణమే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయండి. ప్రజలు నిజంగా మీతో ఉంటే మళ్లీ గెలవండి. అలా చేయకపోతే, మీ గెలుపు చట్టబద్ధం కాదన్నదే ప్రజల అభిప్రాయం అవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ నేడు ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి, కేవలం కుటుంబాధిపత్యానికి వేదికగా మారిందని కోటేశ్వరరావు విమర్శించారు. "ఒక కుటుంబం చుట్టూ తిరిగే పార్టీ, ప్రజా విలువల గురించి మాట్లాడటమే ఆశ్చర్యం. నెహ్రూ, పటేల్, అంబేద్కర్ వంటి నాయకుల కలల భారతదేశాన్ని వీరు స్వార్థ రాజకీయాల వేదికగా మార్చేశారు" అని ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేస్తోందని, ఎన్నికల్లో బూత్ క్యాప్చింగ్, డబ్బుల పంపిణీ, అధికార దుర్వినియోగం వంటి పద్ధతులతో ప్రజా తీర్పును మోసగించిందని కోటేశ్వరరావు మండిపడ్డారు.

"ఎన్నికల యంత్రాంగం కళ్ల ముందే ఓట్ల చోరీ జరిగింది. అధికారంలో ఉన్న సిబ్బంది సహకారంతో ఫలితాలను తారుమారు చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి అవమానం" అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవినీతి, అహంకారం, మోసపు పాలనకు ప్రతీకగా



మారిందని కోటేశ్వరరావు విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏవీ అమలు చేయలేదని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు నిరాశలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

"ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడేది బీజేపీ మాత్రమే. మేము ఓటు కోసం కాదు, దేశ గౌరవం కోసం, ప్రజల న్యాయం కోసం పని చేస్తాం. తెలంగాణలో ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం బీజేపీనే" అని నెల్లూరి కోటేశ్వరరావు తేల్చి చెప్పారు.

ఆయన చివరగా కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి, "మీ గెలుపు మోసపూరితమే. దమ్ముంటే మళ్లీ ప్రజల ముందుకు వచ్చి ఎన్నికల్లో నిలబడి గెలిస్తేనే మీరు నిజమైన ప్రజా ప్రతినిధులవుతారు" అని సవాల్‌ను పునరుద్ఘాటించారు.

# హనుమకొండ డీసీసీ అధ్యక్ష రేసులో జక్కుల రవీందర్ యాదవ్

- ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్‌ను కలిసిన జక్కుల
- కాంగ్రెస్ పార్టీకి 30 సంవత్సరాల నిరంతర సేవలను వివరించిన రవీందర్ యాదవ్
- డివిజన్ స్థాయి నుండి నగర స్థాయికి ఎదిగిన నిబద్ధత కల నాయకుడు
- వరంగల్ నగరంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న రవీందర్ యాదవ్

**హనుమకొండ,అక్టోబర్12 (తెలంగాణ ముచ్చట్లు):**

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ దరఖాస్తు చేసుకున్నారు. హనుమకొండలోని కాంగ్రెస్ భవనంలో జరిగిన సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలసి దరఖాస్తును సమర్పించారు.

ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ పార్టీ పట్ల తన 30 సంవత్సరాల విశ్వాసం, కృషి, సేవలను వివరించారు.1995లో కాజీపేట 3వ డివిజన్ జనరల్ సెక్రటరీగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన, వరంగల్ సిటీ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, డివిజన్ అధ్యక్షుడు, బీసీ సెల్ అధ్యక్షుడు వంటి పలు హోదాల్లో సేవలందించారు.

2005లో 34వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి థండమల్ల రేవతిని విజయం సాధింపజేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు.

తరువాత కాజీపేట 52వ డివిజన్ అధ్యక్షుడిగా సేవలందిస్తూ తన భార్య జక్కుల రమా రవీందర్ యాదవ్‌ను కాంగ్రెస్ తరఫున కార్పొరేటర్‌గా గెలిపించి, జిహెచ్‌డబ్ల్యూఎంసీ ఎన్నికల్లో విజయపథంలో నడిపించారు.

ప్రస్తుతం ఆయన 62వ డివిజన్ కార్పొరేటర్‌గా ఘన విజయం సాధించి పార్టీ తరఫున ప్రజాసేవ చేస్తున్నారు. హనుమకొండ నగరంలో కాంగ్రెస్ బలోపేతం కోసం తన అనుభవం, నిబద్ధతను వినియోగించుకోవాలని, పార్టీ పట్ల తాను చూపిన విధేయతను గుర్తించి ఈసారి జిల్లా అధ్యక్ష పదవికి అవకాశం కల్పించాలని కోరారు.




# పోలియో చుక్కలు వేయడం ద్వారా పిల్లలు ఆరోగ్యభద్రత ఎమ్మెల్యే సందేశం

**చిల్కానగర్, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు)**

పోలియో చుక్కలు వేయుదాం, పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ పి హెచ్ సి లో జరిగిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్ పాల్గొన్నారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, 0-5 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని, దాంతో పోలియోరహిత సమాజాన్ని నిర్మిద్దాం అని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు కౌసల్య రాణి, మానసి రుత్విక, సీహెచ్ఓ శ్యాంసుందర్, సూపర్వైజర్లు పండరయ్య, యాదమ్మ, ప్రమీల, శశిధర్ రెడ్డి, ఫార్మసిస్ట్ నగేష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనారిటీ నాయకులు బదురుద్దీన్, సీనియర్ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, మాస శేఖర్, పిల్లి నాగరాజ్, నిరంజన్, రామ్ రెడ్డి, సుఖ కిరణ్, పి హెచ్ సి అధికారులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల ఆరోగ్యం పరిరక్షణలో, పోలియో నుండి రక్షణలో కొత్త దిశ కనిపించింది.

# 0–5 సంవత్సరాల పిల్లలకు పోలియో రక్షక చుక్కల పంపిణీ

**దమ్మాయిగూడ, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ నియోజకవర్గం కీసర మండలం లో దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం రోజు 0-5 సంవత్సరాల మధ్య ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు అందజేసారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు దోహదం చేయడమే లక్ష్యంగా, తల్లి దండ్రులు ప్రతి చిన్నారి కోసం తప్పకగా రెండు డోసులు పోలియో వాక్సిన్ ఇచ్చుకోవాలని అధికారులు సూచించారు.



ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకుడు గాలి సంపత్ యాదవ్, తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివకృష్ణ మరియు రాజు పాల్గొన్నారు. వారు స్థానిక ప్రజలకు ఈ రోగనిరోధక కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ప్రోత్సాహన ఇచ్చారు. మున్సిపల్ అధికారులు, స్వచ్ఛంద సిబ్బంది సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం, ప్రాంతీయ ఆరోగ్య ప్రమాణాలను పెంచడం మరియు చిన్నారుల భవిష్యత్ ఆరోగ్యాన్ని రక్షించడం లో కీలకంగా నిలిచింది. అధికారులు ప్రతి ఇంటిలోని తల్లిదండ్రులు 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలను వేయించుకోవాలని మళ్లీ మళ్లీ పిలుపునిచ్చారు.

# డ్రైవర్ ఓనర్స్ లసంక్షేమమేనా ధ్యేయం నూతనఅధ్యక్షుడు వీరేష్ గౌడ్

**తెలంగాణ ముచ్చట్లు జోగులాంబ గద్వాల్ జిల్లా**


అక్టోబర్ 12 ఎడిట్ రాజోలి వడ్డేపల్లి మండలలకు సంబంధించిన డ్రైవర్స్ అండ్ ఓనర్స్ ల సంక్షేమం కొరకు తాను నిరంతరం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన వీరేష్ గౌడు అన్నారు ఆదివారం వడ్డేపల్లి మండల కేంద్రమైన శాంతినగర్ పట్టణంలో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నూతన అధ్యక్షునిగా వడ్డేపల్లి మండల పట్టణానికి చెందిన వీరేష్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన వీరేష్ గౌడ్ దృష్టికి డ్రైవర్స్/ఓనర్స్ సమస్యలను కొందరు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడుగా ఎన్నికైన వీరేష్ గౌడ్ మాట్లాడుతూ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ తక్కువ ఎక్కువ బేధం లేకుండా కలిసికట్టుగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించేందుకుకృషి చేయాలని ఐక్యంగా ఉండి పోరాటం చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు

నా వంతు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ ఓనర్స్ కర్రెప్ప బాబు రాజు కృష్ణ రాముడు హెచ్ నరసింహ సోమేశ్ సి రాజు హెచ్ ఈశ్వర్బ మద్దిలేటి ఎరుకలి వెంకటేశు తెలుగు రవి బొంకూర్ అశోక్ కోడిగుడ్ల నరసింహ కుమ్మరి మద్దిలేటి కుమ్మరి పరిష చాకలి మహేష్ చాకలి రాజు చాకలి రమేష్ సైకిల్ షాప్ రమేష్. ముస్లిం బాబు ఉదయ్ కుమార్ గౌడ్. ఆంజనేయులు శాంతిరాజు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు):**

మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పూలు చేర్చి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరమేశ్వర్ రెడ్డి తెలిపినట్లుగా, ఈ సందర్భంగా రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.



# 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ప్రారంభం

**కాప్రా, అక్టోబర్ 12 (తెలంగాణ ముచ్చట్లు)**



ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ లోని వంపుగూడలో ఆదివారం రోజున పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 05 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది, తల్లిదండ్రులు వీటికి సమర్థంగా సహకరించారు.కాప్రా డివిజన్ కాన్టెస్టెడ్ కార్పొరేటర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక హెల్త్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ సహాయదారులు మరియు పి.జి. సుదర్శన్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.ప్రాంతీయ ఆరోగ్య అధికారులు పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటం కోసం మరియు పోలియో వ్యాధిని నిర్మూలించడానికి ఈ రకాల కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయని తెలిపారు.

## త్రిశంకు స్వర్గం!

ఆ ఇద్దరికీ నూరేళ్లు!
ఒకరు ఫాశిస్టులు!
మరొకరుకమ్యూనిస్టులు
వారిది మనువాదం
వీరిది జనవాదం
వారు భావవాదులు
వీరు భౌతికవాదులు!

మనువాదం -ప్రజల
అజ్ఞానంపై నిర్మాణం!
మూఢనమ్మకాలుప్రకృతి
గూర్చిన ఉహాఃకల్పనలు!
అశాస్త్రీయభావ జనాన్ని
దేవలోకంతీసుకుపోయి
భావదరిద్రాన్ని పెంచారు!

కమ్యూనిస్టులు ప్రజలకు
విజ్ఞానబోధలు చేసారు!
రాత్రి బడులు పెట్టారు!
అక్షరజ్ఞానాన్ని ఇచ్చారు!
విద్యుక్త ధర్మాలు నేర్పి
రాజకీయ చైతన్యం ఇచ్చి
పౌరులుగా తీర్చిదిద్దారు!

'జ్ఞానం' నిలకడమీద!
'అజ్ఞానం' పరుగులమీద!
తొంభైయ్యేళ్లకు'మనువు'
రాజయ్యాడు-ప్రజలు
వాళ్ళమాయలోపడ్డారు!
కమ్యూనిస్టులు గల్లంతు!
త్రిశంకుస్వర్గంలో ప్రజలు!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# జనగాం జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి రేసులో

## అన్నం బ్రహ్మా రెడ్డి





**జనగాం,అక్టోబర్12(తెలంగాణ ముచ్చట్లు):**

జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవికి పోటీ రోజురోజుకీ ఉత్కంఠభరితంగా మారుతున్న వేళ, అన్నం బ్రహ్మా రెడ్డి పేరు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నిలిచింది. పార్టీ పట్ల అత్యంత నిష్ఠ, అంకితభావంతో కార్యకర్తలకు అండగా నిలిచే బ్రహ్మా రెడ్డి, గతంలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సమర్థవంతంగా విధులు నిర్వహించి, ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారు.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమానంగా ఆదరణ పొందిన ఆయన, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు నిలిచే నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ శ్రేణులతో సన్నిహిత సంబంధాలు నెరపుతూ, నిరంతర కృషితో పార్టీని బలోపేతం చేస్తున్న బ్రహ్మా రెడ్డి, ఎల్లవేళలా నేలమట్టం నాయకుడిగా ప్రజలకు చేరువగా ఉంటూ ఆదరణ పొందారు.

పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, జిల్లా అధ్యక్ష పదవికి పలు పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ, ప్రజల్లో గాఢమైన విశ్వాసం, కార్యకర్తల బలమైన మద్దతు, నిరంతర సేవా దృక్పథంతో అన్నం బ్రహ్మా రెడ్డి పేరు ముందు వరుసలో నిలుస్తోంది. ఆయన నిష్ఠ, క్రమశిక్షణ, ప్రజలతో సాన్నిహిత్యం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, దిశానిర్దేశాన్ని అందించే కీలక అంశాలుగా భావిస్తున్నారు.

పార్టీ ఉన్నత నాయకత్వం యువ శక్తిని ప్రోత్సహించే, ప్రజాభిముఖ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, అన్నం బ్రహ్మా రెడ్డి ఆదర్శవంతమైన ఎంపికగా చర్చనీయాంశంగా మారారు. జనగామ రాజకీయాల్లో అనుభవజ్ఞుడైన ఆయన, పార్టీ పట్ల అచంచలమైన కట్టుబాటు, ప్రజల మధ్య బలమైన పట్టుతో జిల్లా నాయకత్వానికి సరైన అభ్యర్థిగా నిలుస్తున్నారు.

జిల్లా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు, యువతకు స్ఫూర్తిగా నిలిచేందుకు, ప్రజలకు చేరువగా ఉంటూ పార్టీ లక్ష్యాలను సాధించేందుకు అన్నం బ్రహ్మా రెడ్డి నాయకత్వం ఒక శక్తివంతమైన శక్తిగా మారనుందని రాజకీయ విశ్లేషకులు, కార్యకర్తలు బలంగా అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామం జనగామ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికే అవకాశం ఉందని అంటున్నారు.



# ప్రధాని మోదీకి ట్రంప్ ఆహ్వానం!

ఇజ్రాయెల్, గాజా శాంతి ఒప్పందం నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈజిప్టు వేదికగా సోమవారం జరగబోయే గాజా శాంతి ఒప్పందానికి హాజరు కావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోదీని నిఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానించారు. ఈ మేరకు జాతీయ మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి.

వివరాల ప్రకారం.. ఈజిప్ట్ వేదికగా రేపు ఇజ్రాయెల్ , గాజా మధ్య శాంతి ఒప్పందం జరుగబోతుంది. ఈ శాంతి ఒప్పందంలో ప్రధాని మోదీ హాజరు కావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆకాంక్షించారు. ఈ మేరకు మోదీకి ఆహ్వానం పంపించారు. మరోవైపు.. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్‌సిసి సైతం మోదీని ఆహ్వానించినట్లు సమాచారం. చివరి నిమిషంలో ప్రధాని మోదీకి ఈ ఆహ్వానం అందినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే.. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. మోదీ హాజరుపై ప్రకటన వెలువడాల్సి ఉంది.

**ఇరు పక్షాల అంగీకారం..**

ఇదిలా ఉండగా.. ఆకలి చావులతో రెండేళ్లుగా అల్లాడిపోతున్న కల్లోలిత గాజాలో శాంతి సాధనకు అడుగులుపడిన విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో మొదటి దశను వైరిపక్షాలైన ఇజ్రాయెల్, హమాస్ అంగీకరించాయి. ఈ మేరకు ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేయబోతున్నాయి. రెండేళ్లుగా కొనసాగుతున్న యుద్ధం పూర్తిగా ముగింపునకు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. మొదటి దశ ఒప్పందం ప్రకారం.. గాజాలో దాడులు వెంటనే ఆపేయాలి. తమ చెరలో ఉన్న ఇజ్రాయెల్ బందీలను అతిత్వరలో హమాస్ మిలిటెంట్లు విడుదల చేయనున్నారు. అందుకు బదులుగా తమ నిర్బంధంలో ఉన్న పాలస్తీనా ఖైదీలకు ఇజ్రాయెల్ ప్రభుత్వం విముక్తి కల్పించనుంది. అలాగే గాజా నుంచి ఇజ్రాయెల్ సైన్యం వెనక్కి వెళ్లిపోనుంది.

**రెండు కీలకమైన అంశాలపై రాని స్పష్టత..**

హమాస్ అధీనంలో 20 మంది బందీలు సజీవంగా ఉన్నట్లు అంచనా. భగవంతుడి దయతో వారందరినీ స్వదేశానికి తీసుకొస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు సోషల్ మీడియాలో పోస్టుచేశారు. హమాస్ సైతం స్పందించింది. ఒప్పందం ప్రకారం ఇజ్రాయెల్ సేనలు వెనక్కి వెళ్లిపోవాలని, గాజాలోకి మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ ప్రభుత్వం అనుమతించాలని పేర్కొంది. ఇజ్రాయెల్ బందీలను విడుదల చేస్తామని వెల్లడించింది. అందుకు బదులుగా ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనా ఖైదీలను తమకు అప్పగించాలని తేల్చిచెప్పింది. మరోవైపు రెండు కీలకమైన అంశాలపై స్పష్టత రాలేదు. ట్రంప్ ప్లాన్ ప్రకారం హమాస్ మిలిటెంట్లు ఆయుధాలు వదిలేసి లొంగిపోవాలి. గాజా పరిపాలన బాధ్యతలను నిపుణులతో కూడిన స్వతంత్ర పాలస్తీనా అథారిటీకి అప్పగించాలి. ఈ రెండింటిపై హమాస్ గానీ, ఇజ్రాయెల్ గానీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం.

# భారత్‌తో బంధానికి అత్యధిక ప్రాధాన్యం



భారత్‌తో సంబంధాలకు అమెరికా అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని సెర్గియో గోర్ చెప్పారు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలపడాలన్నదే తమ ఆకాంక్ష అని వ్యాఖ్యానించారు. భారత్‌లో అమెరికా రాయబారిగా నిమితుడైన సెర్గియో గోర్ శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా సంతకం చేసిన చిత్రపటాన్ని మోదీకి బహూకరించారు.

రక్షణ, వ్యాపారం, వాణిజ్యం, అరుదైన ఖనిజాలు వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై మోదీ, సెర్గియో చర్చించారు. ఆరు రోజుల పర్యటన నిమిత్తం సెర్గియో శనివారం ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. తొలుత భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తోపాటు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీతో సమావేశమయ్యారు. ఆ తర్వాత మోదీని కలుసుకున్నారు. సెర్గియోతో మా ట్లాడడం సంతోషంగా ఉందంటూ మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. అమెరికా రాయబారిగా ఆయన నేతృత్వంలో భారత్-అమెరికా సమగ్ర వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. భారత ప్రధాని నరేంద్ర మో దీ గొప్ప నాయకుడు, మంచి మిత్రుడు అంటూ డొ నాల్డ్ ట్రంప్ తరచుగా ప్రశంసిస్తుంటారని సెర్గియో గోర్ గుర్తుచేశారు. మోదీతో కీలక అంశాలపై చర్చించానని తెలిపారు. వరుస భేటీల అనంతరం ఆయన మీడియా మాట్లాడారు. రక్షణ, వాణిజ్యం, టెక్నాలజీ, ఖనిజాలు సహా ద్వైపాక్షిక వ్యవహారాలపై అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలో భారత్-అమెరికాలు మరింత సన్నిహితంగా మారడం ఖాయమని అన్నారు. ఇరుదేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నదే తన ఆకాంక్ష అని ఉద్ఘాటించారు.

# మహిళా జర్నలిస్టులకు అఫ్ఘన్ మంత్రి ఆహ్వానం

విలేకరుల సమావేశంలో మహిళా జర్నలిస్టులు పాల్గొనకుండా నిషేధం విధించారంటూ విమర్శలు ఎదుర్కొన్న అఫ్ఘన్ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తాఖీ తప్పు సరిదిద్దుకునే ప్రయత్నం చేశారు. ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశానికి హాజరు కావాల్సిందిగా మహిళా జర్నలిస్టులను మంత్రి ఆహ్వానించారు.

శుక్రవారం ఢిల్లీలోని అఫ్ఘనిస్థాన్ ఎంబసీలో ముత్తాఖీ మీడియా సమావేశం నిర్వహించగా, ఇందులో ఒక్క మహిళ కూడా కనిపించలేదు. మహిళా జర్నలిస్టులను పాల్గొనకుండా అడ్డుకున్నారనే వార్తలు వచ్చాయి. ఇదే విషయాన్ని వెల్లడిస్తూ కొందరు మహిళా పాత్రికేయులు సోషల్‌మీడియా ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో తమ ప్రమేయం ఏమీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.



# భారత మార్కెట్‌లో టాటా మోటార్స్ హవా..




దేశీయ ప్రముఖ ఆటో మొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ భారత ఆటోమొబైల్ రంగంలో తాజాగా ఓ మైలురాయి సాధించింది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో కంపెనీ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా రిటైల్ అమ్మకాలతో సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఇదే సమయంలో మార్కెట్‌లో ఇప్పటికే కీలక స్థానంలో ఉన్న మారుతీ సుజుకీ తన ఆధిపత్యాన్ని మరింత చాటగా.. హ్యుందాయ్, కియా వంటి ఇతర కంపెనీలు అమ్మకాల్లో వెనుకబడ్డాయి. వాహన్ పోర్టల్ విడుదల చేసిన లెక్కల ఆధారంగా ఈ సమాచారం వెల్లడైంది. స్పష్టంగా చెప్పాలంటే సెప్టెంబర్‌లో టాటా మోటార్స్ 40,594 కార్లను విక్రయించింది. అందులోనూ నెక్సాన్ మోడల్ విపరీతంగా డిమాండ్ ఉన్నది.

ఈ ఒక్క మోడల్‌నే 22,500 యూనిట్లకుపైగా అమ్ముడయ్యింది. కంపెనీ మార్కెట్ వాటా 11.52 శాతం నుంచి 13.75 శాతానికి పెరిగింది. ఇదిలా ఉంటే.. ప్యాసింజర్ వాహనాల్లో మారుతీ సుజుకీ దూసుకెళ్లింది. మొత్తం 1,23,242 యూనిట్లు విక్రయించి, మార్కెట్‌లో 41.17 శాతం వాటాను సొంతం చేసుకుంది. గతేడాదితో పోలిస్తే సంస్థ విక్రయాల్లో, వాటాలో స్వల్ప మెరుగుదల కనిపించింది. ఇక మూడో స్థానాన్ని స్థానాన్ని మహీంద్రా అండ్ మహీంద్రా దక్కించుకుంది. థార్, స్కార్పియోకు డిమాండ్ రాగా.. 37,659 కార్లు విక్రయించి 12.58 శాతం వాటా సాధించింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా ఈసారి మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. గత సంవత్సరం ఇదే సమయంలో 38,833 కార్లు అమ్మిన సంస్థ.. ఈ సెప్టెంబర్‌లో మాత్రం 35,812 యూనిట్ల అమ్మకాలకే పరిమితమైంది.

దీంతో కంపెనీ మార్కెట్ షేర్ 13.72 శాతం నుంచి 11.96 శాతానికి పడిపోయింది. అలాగే కియా ఇండియా, టయోటా కిర్లోస్కర్ మోటార్స్ తమ మార్కెట్ వాటాను కోల్పోయాయి. దేశవ్యాప్తంగా ప్యాసింజర్ కార్ల మొత్తం అమ్మకాలు ఈ నెలలో 6 శాతం పెరిగి 2,99,369 యూనిట్లుగా నమోదయ్యాయి. ఇక ద్విచక్ర వాహనాల విభాగంలో హీరో మోటోకార్ప్ తన మార్కెట్ హోల్డింగ్‌ను 22.48 శాతం నుంచి 25.1 శాతానికి పెంచుకుంటూ ముందంజ వేసింది. మరోవైపు, హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా తన వాటాను 27.7 శాతం నుంచి 25.05 శాతానికి కోల్పోయింది. టీవీఎస్ మోటార్ సంస్థ మాత్రం మార్కెట్ వాటాలో పురోగతి సాధించింది. మొత్తం మీద టూవీలర్ అమ్మకాలు 6.5 శాతం వృద్ధి చెందినట్లుగా డేటా తెలిపింది.



# వెల్టూర్ లో ఘనంగా పాస్టర్స్ డే వేడుకలు

- **సురేష్ కుమార్ పాస్టర్ మన చర్చి వెల్టూర్**

**పెద్దమందడి,అక్టోబర్12 (తెలంగాణ ముచ్చట్లు):**



పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోని మన చర్చిలో ఆదివారం పాస్టర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పాస్టర్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రార్థనలతో, స్తోత్రగీతాలతో విశేషంగా జరిగింది.ఈ సందర్భంగా చర్చి సభ్యులు, యువకులు, పిల్లలు పాల్గొని పాస్టర్ల సేవలను గుర్తుచేసుకుంటూ దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. పాస్టర్ సురేష్ మాట్లాడుతూ, "పాస్టర్స్ డే అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, దేవుని వాక్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న పాస్టర్లను గౌరవించడానికి మనకు లభించిన పవిత్రమైన రోజు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ సురేష్ కుమార్ కు చర్చి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసి, పాస్టార్ల సేవలను స్మరించుకున్నారు. పిల్లలు బైబిల్ వచనాలు చదివి, ప్రత్యేక కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనతో అందరికీ ఆశీర్వాదాలు అందించారు. అనంతరం కొత్తకోట చర్చి లో నిర్వహించిన బైబిల్ క్విజ్ పోటీలో మొదటి బహుమతి పొందిన గుండెల సుభాష్ ను పాస్టర్ సురేష్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in